


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

మంగళవారం అక్టోబర్ 01, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - వర్ష ఋతువుభాద్రపద మాసం - బహుళ పక్షం
తిథి:చతుర్దశి రా8.49
వరకువారం:మంగళవారం(భౌమ్యవాసరే)నక్షత్రం:పుబ్బ
దుర్ముహూర్తము:ఉ8.18 - 9.07మరల రా10.44 - 11.32అమృతకాలం:తె4.27నుండి
రాహుకాలం:మ3.00 - 4.30యమగండ/కేతుకాలం:ఉ9.00 - 10.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 29 వైఎస్ఆర్/కడప మంగళవారం, 01 అక్టోబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 29 YSR/KADAPA Tuesday, 01 October 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# దర్యాప్తు, విచారణ సంస్థలతో చంద్రబాబు భేటీ



అమరావతి: సెప్టెంబర్ 30. (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్‌లోని దర్యాప్తు, విచారణ సంస్థలతో సచివాలయంలో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పలు కేసుల విచారణ, వాటి దర్యాప్తునకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఫైబర్ నెట్, మదనపల్లెలో ఫైళ్ల దగ్ధం, ఇసుక దోపిడీకి సంబంధించిన కేసులపై ఆరా తీశారు. మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసుపై సీఐడీ విచారణ జరుపుతోంది. దీనికి సంబంధించి రాష్ట్రంలో చేపట్టిన చర్యలతో పాటు కేసు పురోగతిపై చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో జరిగిన ఇసుక దోపిడీపైనా విచారణ జరుగుతోంది. దీనిపైనా సీఎం వాకబు చేశారు. మద్యం కుంభకోణంపైనా సంబంధిత అధికారులను చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, డీజీపీ ద్వారకా తిరుమలరావు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్, విజిలెన్స్ డీజీ, సీఐడీ చీఫ్ హాజరయ్యారు.

# డీఎస్సీ.. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్

## 9న నియామక పత్రాలు: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: సెప్టెంబర్ 30 (తరణం బ్యూరో)కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు విడుదల చేశామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేస్తామన్నారు. గత పదేళ్లలో భారాస ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని.. కేవలం 7వేల పోస్టులతో ఒకే నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని.. త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. పాఠశాల ఫీజుల నియంత్రణపై త్వరలో కమిటీ వేస్తామని సీఎం తెలిపారు

# కీరవాణి 'ఓం నమో నారాయణాయ' ఆడియో

## . థాంక్స్ చెప్పిన పవన్




అమరావతి: సెప్టెంబర్ 30 (తరణం బ్యూరో)'ఓం నమో నారాయణాయ' మంత్రాన్ని సాధారణ ప్రజలు సైతం సులువుగా పఠించేందుకు వీలుగా ఆడియో రికార్డు రూపొందించిన ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.తిరుమల మహా ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం భక్తి భావం కలిగిన ప్రతి ఒక్కరికీ తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ఈ ఆవేదన నుంచే ప్రాయశ్చిత్త దీక్ష ప్రారంభించినట్లు తెలిపారు. దీక్షకు సంఘీభావంగా జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులతోపాటు ధార్మిక విశ్వాసాలు కలిగిన వారందరూ ఆలయాల్లో పూజలు, హోమాలు, భజనలు చేస్తున్నారని వివరించారు. దీక్షలు, పూజలు చేసే వారంతా ఓం నమో నారాయణాయ మంత్రం పఠిస్తున్నారని..వారికి ఉపయోగపడేలా కీరవాణి ఆడియో రికార్డు చేశారని కితాబిచ్చారు. ఈ గీతమంతా భక్తి భావంతో సాగిందని.. ఇందులో భాగస్వాములైన సంగీత కళాకారులు, సాంకేతిక నిపుణులకు పవన్ ధన్యవాదాలు తెలిపారు.

# ఖర్గే సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలి.. వికసిత్ భారత్‌ను చూడాలి

## అమిత్ షా కౌంటర్



ఢిల్లీ : సెప్టెంబర్ 30. (తరణం బ్యూరో)ప్రధాని నరేంద్ర మోదీ ని గద్దె దించేవరకూ తాను చనిపోనని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు.జమ్మూకశ్మీర్‌లో ఖర్గే చేసిన ఈ వ్యాఖ్యలపై అమిత్‌షా మండిపడ్డారు. అవి పూర్తిగా విద్వేషపూరిత వ్యాఖ్యలని పేర్కొన్నారు.ఖర్గే తన వ్యక్తిగత ఆరోగ్య విషయాల్లోకి అనవసరంగా ప్రధాని నరేంద్రమోదీ(%చీుశీవఅతీు వీశీఅఱ%) ని లాగారని అమిత్ షా అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈమేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు. "నిన్న జమ్మూకశ్మీర్‌లో మల్లికార్జున ఖర్గే చేసిన ప్రసంగంలో అసహ్యకరమైన వ్యాఖ్యలు చేసి తన పార్టీ నేతలను మించిపోయారు. ప్రధాని మోదీపై కాంగ్రెస్ నాయకులకు ఎంతో ద్వేషం, భయం ఉందో ఈ వ్యాఖ్యలు తెలియజేస్తున్నాయి. వారు నిరంతరం మోదీ గురించే ఆలోచిస్తున్నారని ఇవి చెబుతున్నాయి" అని షా విమర్శించారు.ఇక ఖర్గే ఆరోగ్యంపై అమిత్ షా స్పందించారు. "ఖర్గే ఆరోగ్యం విషయంలో మోదీ జీ, నేను ప్రార్థిస్తున్నాం. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని మనమందరం ప్రార్థించాలి. ఆయన ఇంకా చాలా సంవత్సరాలు జీవించాలి. 2047 నాటి వికసిత్ భారత్‌ను చూడాలి" అని షా ఆకాంక్షించారు.జమ్మూకశ్మీర్‌లోని జస్‌రోటాలో ఆదివారం ఏర్పాటుచేసిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించే వరకూ పోరాడుతూనే ఉంటామని ఆయన స్పష్టంచేశారు. ప్రస్తుతం తన వయసు 83 సంవత్సరాలైనప్పటికీ అప్పుడే చనిపోనని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని గద్దె దించేవరకూ రాజకీయాల్లో క్రియాశీలంగానే ఉంటానని తెలిపారు. ఈసందర్భంగా ఆయన స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వైద్య సాయం పొందిన తర్వాత భావోద్వేగపూరితంగా ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే వ్యాఖ్యలపై భాజపా నేతలు మండిపడుతున్నారు. మరోవైపు అస్వస్థతకు గురైన ఖర్గేకు ప్రధాని మోదీ ఫోన్ చేసి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు.

# రెజ్లర్లను కలవడానికి ఆయనకు 5 నిమిషాలు దొరకలేదా

## మోదీపై ప్రియాంక విమర్శలు



చండీగఢ్: సెప్టెంబర్ 30 (తరణం బ్యూరో)హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజులే మిగిలిఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అధికార పీఠాన్ని సొంతం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే అంబాలలో కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం౦%) ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా (%ూతీఱయఱఅఖ +ుఅస్త్రఱ ఖుఅతీు%) పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మోదీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు."మన దేశ స్టార్ రెజర్లు అసలు ఏం చేశారు..? న్యాయం కోసం రోడ్డుపై నిరసనలు తెలిపారు. అయినా, రెజ్లర్లను కలవడానికి ప్రధాని నరేంద్ర మోదీకి 5 నిమిషాల సమయం కూడా దొరకలేదు. ఇంతవరకు ఆయన ఒక్కసారి కూడా వారితో సమావేశం కాలేదు. రెజ్లర్లను భాజపా ప్రభుత్వం రోడ్డున పడేసింది. ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో ప్రజలంతా చూశారు. ఆత్మగౌరవం కోసం మీరంతా పోరాడుతున్నారు. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ఇంతవరకు మీకోసం మోదీ సర్కార్ ఏమీ చేయలేదు. హరియాణా ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలంటే భాజపా ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉంది" అంటూ ప్రియాంక గాంధీ విరుచుకుపడ్డారు.

# సచ్చిదానంద మూర్తి భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు

## వెంకయ్యనాయుడు



గుంటూరు : సెప్టెంబర్ 30 (తరణం బ్యూరో)భారతీయతత్వ శాస్త్రంలో లౌకిక, అలౌకిక అంశాలతో పాటు... కాస్మాలజీ, మెటా ఫిజిక్స్ వంటి ఆధునిక శాస్త్రాలు కూడా ఉన్నాయని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు.గుంటూరు జిల్లా నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సచ్చిదానంద మూర్తి శత జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ విడుదల చేసిన పోస్టల్ కవర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. చైతన్యం, జ్ఞాన సముపార్జన అంశాల్లో భారత్ ప్రపంచంలోని చాలా దేశాల కంటే ముందంజలో ఉందన్నారు.ఆచార్య నాగార్జునుడు, ఆది శంకరాచార్యులు, బుద్ధుడు, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, వేమన వంటి వారిని భారతీయతత్వానికి మూలపురుషులుగా అభివర్ణించారు. తర్వాత కాలంలో జిడ్డు కృష్ణమూర్తి, సర్వేపల్లి రాధాకృష్ణన్‌తోపాటు కొత్త సచ్చిదానంద మూర్తి భారత తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేశారని కొనియాడారు. మన ఉపనిషత్తుల్లో ఎన్నో మంచి అంశాలు ఉన్నాయన్నారు. భారతీయ మూలాల్లోకి వెళ్లి మన తత్వశాస్త్రాన్ని నేటి తరానికి అందించిన మహనీయుడు సచ్చిదానంద మూర్తి అని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, యూనివర్శిటీ ఉపకులపతి గంగాధరరావుతోపాటు అధికారులు పాల్గొన్నారు.

# తమిళనాడులోని పలు విద్యాసంస్థలకు బాంబు బెదిరింపులు



మదురై: సెప్టెంబర్ 30 (తరణం బ్యూరో)దేశంలో బాంబు బెదిరింపు మెయిల్లు తరచూ అధికారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కాగా, తాజాగా తమిళనాడులోని పలు విద్యాసంస్థలకు బాంబు బెదిరింపు మెయిల్లు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని మదురై ప్రాంతంలో ఉన్న కేంద్రీయ విద్యాలయం, జీవన స్కూల్, వేలఅమ్మాల్ విద్యాలయాలకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ రావడంతో సిబ్బంది అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్స్ ఆయా పాఠశాలలకు చేరుకొని తనిఖీలు చేపట్టారు.కాగా ఇటీవల కర్ణాటక రాజధాని బెంగళూరు లోని ప్రముఖ తాజ్ వెస్ట్ అండ్ హోటల్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. ఇందులో రాజకీయ నాయకులు, క్రికెటర్లు, ప్రముఖులు బస చేస్తుంటారు. ఢిల్లీలోని పలు స్కూళ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలకు కూడా పలుమార్లు బూటకపు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే.

01.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 9/30/2024 6:51 PM Page 2



# కలెక్టర్ గారు స్పందించి నిధులను మంజూరు చేయాలి

- ఒంటిమిట్ట మండలాన్ని కరువు నుండి కాపాడాలి
- రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు ట్యాంకర్ల ద్వారా టిటిడి అధికారులు నీటి సరఫరా
- 1200 అడుగులు బోర్లు వేసిన నీళ్లు దొరకని వైనం
- సోమశిల బ్యాక్ వాటర్ లో నీళ్లు ఎండకు ముందే ఒంటిమిట్ట చెరువుకు నీటిని విడుదల చేయాలి
- వైసీపీ ప్రభుత్వానికి వచ్చిన విమర్శ టిడిపి ప్రభుత్వానికి రాకుండా చూడాలని విజ్ఞప్తి
- మాజీ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య





– ఒంటిమిట్ట సెప్టెంబర్ 30 తరణం విలేఖరి మూలనబడ్డ శ్రీరామ ఎత్తిపోతల పథకం పంపింగ్ స్కీము మరమ్మత్తులకు గాను మీరు నిధులు మంజూరు చేస్తామని మౌఖికంగా ఇచ్చిన ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు మరమ్మత్తు పనులు పూర్తి చేశారని మాజీ రాష్ట్ర కలుగీత కార్పొరేషన్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య అన్నారు. ఆయన ఆదివారం ఒంటిమిట్టలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ 15 రోజులు ఒంటిమిట్ట చెరువుకు ఒక మోటార్ ద్వారా నీరు అందించారన్నారు. మరలా పైపు పగిలిపోయింది. స్కీము యధాస్థితికి చేరుకుందన్నారు. దయవుంచి మీరు ఒక విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సోమశిల ప్రాజెక్టులో 55 టీఎంసీల నీరు ప్రస్తుతం ఉందని, ఈ బ్యాక్ వాటర్ నుంచి ఒంటిమిట్ట చెరువుకు నీటిని తరలించాల్సిన అవసరం ఉందన్నారు. మార్చిలో ఒంటిమిట్ట కోదండ రాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీరాముల వారి కళ్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచ్చేయుచున్నారని అన్నారు. పక్కనే నీటిని పెట్టుకుని ఒంటిమిట్ట చెరువును ఖాళీగా ఉంచడం ఏమిటని ప్రశ్నించే అవకాశం ఉందని అన్నారు. యుద్ధ ప్రాతిపదిక పైన ఒంటిమిట్ట చెరువుకు నీటిని విడుదల చేసే పంపింగ్ స్కీముకు మరమ్మతులు చేపట్టి నీరు విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో ఉన్న జగన్ రెడ్డి పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల గడిచిన నాలుగు సంవత్సరాలుగా ఒంటిమిట్ట మండలంలో దుర్భిక్షమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. 1200 అడుగుల వరకు బోరు వేసినా కూడా నీరు పడకుండా ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం రామాలయానికి వచ్చే భక్తులకు త్రాగునీరు మరుగుదొడ్లకు వెళ్లడానికి నీరు లేకపోవడంతో టిటిడి అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని అన్నారు. వర్షాలు కురుస్తున్న ఒంటిమిట్ట మండలంలో కృత్రిమమైన కరువు ఏర్పడుతున్నదని అన్నారు. ఈ విధంగా కరువు ఏర్పడడానికి గతంలో ఉన్న వైఎస్ఆర్ ప్రభుత్వమే కారణమని అన్నారు. ఇదే విమర్శ తెలుగుదేశం ప్రభుత్వానికి కూడా రాకుండా తగిన చర్యలు తీసుకొని వెంటనే శ్రీరామ ఎత్తిపోతల పథకానికి నిధులను మంజూరు చేయాలని ఒంటిమిట్ట మండల ప్రజల పక్షాన, ఒంటిమిట్ట మండల పరిధిలోని రైతుల పక్షాన తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ రామదాసు, యువ నాయకులు దున్నుతుల రఘురామిరెడ్డి, రేవెల్ల బాలమునయ్య, మోదుగుల నరసింహులు, మామిళ్ళ ఈశ్వరయ్య, కృష్ణయ్య, కొత్తపల్లి వెంకటేశు తదితర టిడిపి నేతలు ఉన్నారు.

# దిగ్విజయం గ్రంధావిష్కరణ



మదనపల్లి సెప్టెంబర్ 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి రచయితలు సంఘం కార్యాలయం లో ప్రధాన కార్యదర్శి లింగాల యుగంధరాచారి ఆధ్వర్యంలో దిగ్విజయం గ్రంధావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధ్యక్షులు పీ.వీ.ప్రసాద్, సమీక్షకులు మునిగోపాలకృష్ణ ఆత్మీయ అతిథిగా మరియు దిగ్విజయం (వాస్తు కావ్యం) గ్రంధావిష్కరణ కామకోటి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా రచయిత కుంటముక్కల సుబ్రహ్మణ్యం నాయుడు ను అధ్యక్ష కార్యదర్శులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో నాగరాజు, రామ్మోహన్ నాయుడు, వంశీధర్, బి శ్రీనివాసులు, జగన్మో హన్, మోహన్ రెడ్డి, చలపతి, ప్రసాద్ శర్మ, నాగభూషణ రావు, రచయిత శిష్యగణం, దివాకర్ కు మదనపల్లి రచయితల సంఘం సన్మానించింది. ఉపాధ్యాయుడు కావ్యం ముద్రణకు విడుదల, కావడానికి కృషి చేసిన మంజు ప్రీతం కు ధన్యవాదాలు తెలిపారు. దిగ్విజయం గ్రంధావిష్కరణ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహాలయ అమావాస్య

- పితృదేవతలకు పిండ ప్రధానాలను ఘనంగా నిర్వహించారు ,
- జిల్లా బ్రాహ్మణ మరియు పురోహితం సమాఖ్య సంఘం ఉపాధ్యక్షుడు వారణాసి శ్రీధర్ శర్మ ,






కడప సెప్టెంబర్ 30 (తరణం విలేకరి), భక్తిశ్రద్ధలతో మహాలయ అమావాస్యను పురస్కరించుకుని ఘనంగా పితృదేవతలకు పిండ ప్రధానాలను ఘనంగా నిర్వహించామని జిల్లా బ్రాహ్మణ మరియు పౌరోహిత సమాఖ్య సంఘం ఉపాధ్యక్షుడు వారణాసి శ్రీధర్ శర్మ తెలిపారు . ఈ సందర్భంగా శ్రీధర్ శర్మ మాట్లాడుతూ పుష్పగిరి అనే పుణ్యక్షేత్రానికి ఆ పేరు ఎలా వచ్చింది అంటే కృతయుగం నాటి ఆలయం లో స్వామి స్వయంభు మూర్తిగా వెలిశాడని కాంపల్లి చిన్న గ్రామం గరుత్మంతుని తల్లి దాస్య విముక్తి కోసం అమృత భాండాన్ని తీసుకువెళ్లే క్రమంలో ఇంద్రుడు వజ్రాయుధాన్ని ప్రయోగం చేయడం వలన అమృతభాండంలోని కొన్ని బిందువులు పినాకిని నదిలో పడడం వలన అమృతం వలికిన క్షేత్రంగా ప్రసిద్ధి చెందినది ఇక్కడ నివాసం ఉంటున్న రైతు వృద్ధ దంపతులు ఆ నీటిని తాగడం వలన యవ్వనస్తులగా మారడంతో ఆ విషయం తెలుసుకొని గ్రామస్తులు అందరూ ఆ నీటిని తాగడం మొదలుపెట్టి యవ్వనస్తులుగా మారుతుండటంతో తద్వారా యమధర్మరాజు యోగ దృష్టితో చూడగా అక్కడ అమృతభాండములు వలికినట్లు గుర్తించి ఆ కైలాసనాధుడైన ఈశ్వరుని సంప్రదించగా బ్రహ్మ, విష్ణు దేవుళ్లంతా కలిసి కైలాస పర్వతం వద్ద కొండను వాయు పుత్రుడు తీసుకుని వచ్చి అమృత బాండవులు పాడిన చోట వేసిన తర్వాత పుష్పంలా తిరగడంతో “పుష్పగిరి “అనే పేరు వచ్చిందని ఆయన తెలిపారు. ఉయ్యాల నరసింహమూర్తి మార్గదర్శకంలో పెన్నేటి సునీల్ కుమార్ ,సుదర్శన్ దుర్గాబాయి, పొదిలి నారాయణమూర్తి, అంజన్ కుమార్ సహకారంతో టిడిపి మేనిఫెస్టోలో కులవృత్తిగా గుర్తించాలని ఆమిదాల నరసింహమూర్తి నేతృత్వంలో విశేష కృషిచేసి బ్రాహ్మణుల పౌరోహిత్యాన్ని కులవృత్తిగా గుర్తించేందుకు అడుగులు వేయడం జరిగింది వారి అడుగుజాడలలో మూర్తి రాజు సత్యనారాయణ రాజు సహకారంతో మహాలయ అమావాస్య పురస్కరించుకొని ఈరోజు మఖా నక్షత్రం , పితృనక్షత్రం ,మహాలయ పక్షంలోని భరణి నక్షత్రం మూడు నక్షత్రాల కలయికతో శుభదినంగా భావిస్తూ తల్లితండ్రులు బ్రతికున్నప్పుడు ఎంత ప్రేమగా చూసుకుంటారో వారు గతించినప్పుడు కూడా అంతే ప్రేమగా సంవత్సరానికి ఒకసారి వచ్చే మహాలయ అమావాస్య రోజున పిండ ప్రదానం చేసి పితృదేవతలను స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు .దక్షిణ కాశీగా పిలవబడుతూ శివకేశవులు కలిసి ఉన్న ప్రసిద్ధి చెందిన అతి పవిత్రమైన పుణ్యక్షేత్రం పుష్పగిరి కొండ దిగువన “మహా రుద్రపాదం” వద్ద మహాలయ అమావాస్యను పురస్కరించుకుని పిండ ప్రధాన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది . అర్చకులు వారణాసి ప్రసాద్ శర్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య , జిల్లా ఉపాధ్యక్షుడు వారణాసి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మహాలయ అమావాస్య ను పురస్కరించుకొని జిల్లాలోని నలుమూలల నుంచి పుష్పగిరి క్షేత్రంలో పితృతర్పణాలను నిర్వహించడానికి అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొనడం జరిగింది. శివుడు ఆనందతాండవంలో ఉద్భవించిన నది శివధనస్సు రేఖ వెంబడి ప్రవహించినది పుష్పగిరి శివుని ధనస్సు పేరు “పినాకం “అని ఈ నది ఉత్తరం నుంచి దక్షిణానికి ప్రవహించడం చేత దక్షిణ కాశీ గా పిలవబడుతుందన్నారు “శివకేశవులు” ఇరువురు తమ పాదాలతో పర్వతాన్ని తొక్కడం వలన శివకేశవుల పుణ్యక్షేత్రం “పుష్పగిరిగా”విరాజిల్లుతుందన్నారు. “మహా రుద్ర పాదం” సన్నిధిలో పిండ ప్రదానాలను చేస్తే శుభం కలగడంతోపాటు కైలాస ,వైకుంఠ ప్రాప్తి కలుగుతుందన్నారు . ఏకాదశి తర్వాత ద్వాదశి ప్రత్యేకమైన తిథి. ఈ కార్యక్రమం దాదాపు మూడు గంటల పాటు నిర్వహించిన అనంతరం పితృదేవతలకు సమర్పించిన పిండ ప్రధానలను పవిత్ర పెన్నా నదిలో నిమజ్జనం చేశారు . ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తాదులు వారు వారి కుటుంబ సభ్యులతో పాల్గొనడం జరిగింది.

# నవీన్ న్యూరో కేర్ ఉచిత వైద్య శిబిరం



ఒంటిమిట్ట సెప్టెంబర్ 30 తరణం విలేఖరి కడప జిల్లా ఒంటిమిట్ట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కడపకు చెందిన నవీన్ న్యూరో ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. మండలంలోని నలుమూలల నుండి వ్యాధిగ్రస్తులు వచ్చి వారికి తన సమస్యలను విన్నవించారు. ఆయన పరిశీలించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందు బిళ్ళలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ అరికాళ్ళలో తిమ్మిర్లు, నడుము నొప్పి, పక్షవాతము, , తలనొప్పి, బుద్ధి మాంజము తదితర వ్యాధులకు మందులు పంపిణీ చేస్తున్నామని వారు తెలిపారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని పలు గ్రామాల నుండి ప్రజల అధికంగా వచ్చి మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాటిక వెంకటరమణ, నాగముణి, చెంచయ్య, ఈశ్వర్ నవీన్ న్యూరో కేర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాల్కంట్ క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికైన మఠం విద్యార్థి నాగపల్లవి



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 30(తరణం విలేఖరి) :మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కె.నాగపల్లవి మాల్కంట్ క్రీడా పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (యస్.జీ.యఫ్.) నిర్వహించిన జిల్లా స్థాయి మాల్కంట్ పోటీలలో అండర్ 14 విభాగంలో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం తమ పాఠశాలకు గర్వకారణమన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు క్రమశిక్షణ ఆటపాటల్లో రాణించడానికి పి.డి. పుష్పలత తోపాటు సీనియర్ తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి, వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయనుల ప్రోత్సాహం ఉందని వారు పేర్కొన్నారు.

# శాశ్వత పరిష్కారం గా నీరు అందించాలి

- పోతుగుంట రమేష్ నాయుడు

ఒంటిమిట్ట చెరువుకు శాశ్వత పరిష్కారంగా నీరు అందించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. ఆయన సోమవారం ఒంటిమిట్ట మండలంలో బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువుకు శాశ్వత పరిష్కారంగా నీరు అందించాలని, ఒక మంచి ఉద్దేశంతో 2014 లో ఇది ప్రారంభించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వంలో ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఆ పైపులన్నీ తుక్కుబట్టి ఉన్నాయని, అలాంటి వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి అవసరమన్న చోట కొత్తగా పైపులు



వేసి చెరువుకు నీరు అందించాలని అన్నారు. భక్తులకు అందరికీ ఇది ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, బిజెపి సీనియర్ నాయకులు పాటూరు గంగిరెడ్డి , సుబ్బారెడ్డి, యువ నాయకులు భాను ప్రకాష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

01.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 9/30/2024 6:51 PM Page 3



# విశాఖ వేదికగా క్రికెట్ మ్యాచ్



విశాఖపట్నం.సెప్టెంబర్30,తరణం ప్రతినిధిరంజీ ట్రోఫీలో ఆడే ఆంధ్ర జట్టుకు రికీ బుయ్ మరోసారి నాయకత్వం వహించనున్నారు.వచ్చేనెల 11న తొలి మ్యాచ్లో విదర్భతో ఆంధ్ర జట్టు తలపడనుంది. 18న గుజరాత్తో,26న హిమాచల్ ప్రదేశ్తో ఆంధ్ర జట్టు ఆడనుంది. విశాఖ వేదికగా హిమాచల్ ప్రదేశ్తో మ్యాచ్ జరగనుంది.విశాఖ ప్లేయర్ రికీ బుయ్ కెప్టెన్గా,షేక్ రషీద్ వైస్ కెప్టెన్గా ఎంపికయ్యారు.

# గ్రామ జ్యోతి సొసైటీ డైరెక్టర్ సుభద్రకు బెస్ట్ సీసీ అవార్డు




మదనపల్లి సెప్టెంబర్ 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :యుఆర్ఐ యునైటెడ్ రిలీజియన్స్ ఇనిషియేటివ్ ప్రపంచం లోని అన్ని మతాల సామరస్యం కోసం ప్రపంచ శాంతి, సహృద్భావం, సర్వ మానవ సౌభ్రాతృత్వా న్ని అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమం యుఆర్ఐ అని సుభద్ర అన్నారు. 25 సంవత్సరాల క్రితం దక్షిణ భారత దేశంలో ప్రారంభమైన సిల్వర్ జూబ్లీ సందర్భంగా కేరళలో ఊటీ సమీపంలో కోటగిరి ప్రాంతంలో జోనల్ అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో గత పది ఏళ్ళ గా తాను అందిస్తున్న సేవలను, కృషిని నిరంతరం తాను యుఆర్ఐ కోసం శ్రమిస్తున్న విధానాన్ని గుర్తించి సౌత్ ఇండియా జోనల్ కౌన్సిల్ డాక్టర్ అబ్రహం, మత్తయి కుట్టి మరియు ఇతర పాలక వర్గం ప్రశంసించి తనకు బెస్ట్ సీసీ అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవార్డుతో పాటు మెమొంటో ప్రశంసా పత్రాన్ని అందించి శాలువతో సన్మానించారు. తన సేవలను గుర్తించిఅవార్డు అందజేయడం పట్ల యుఆర్ఐ టీమ్ కి, డాక్టర్ అబ్రహం కి మరియు మత్తయి కుట్టి కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏ యూ లో అక్టోబర్ 1న బి.ఆర్క్ స్పెషల్ ఎగ్జామినేషన్




విశాఖపట్నం.సెప్టెంబర్30,తరణం ప్రతినిధి ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అయిదవ సంవత్సరం రెండవ సెమిస్టర్ స్పెషల్ ఎగ్జామినేషన్ అక్టోబర్ 1వ తేదీన నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ రిజిస్టర్ ఎగ్జామినేషన్స్ జె.రత్నం తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5 గంటల వరకు ఈ పరీక్ష జరుగుతుందన్నారు. 2019- 20 నుంచి ప్రవేశం పొందిన విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని వివరించారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్

### ...ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



అనకాపల్లి.సెప్టెంబర్30,తరణం ప్రతినిధి అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు.నియోజకవర్గం పరిధిలో పలు గ్రామాల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీలను సమర్పించారు.వీటిని పరిశీలించిన ఆయన పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.మిగిలిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# బెల్ట్ గ్రేడింగ్ పోటీలలో యూత్ కరాటే క్లబ్ విద్యార్థుల ప్రతిభ

### బెస్ట్ అండ్ హార్డ్ స్పోర్ట్స్ కరాటే
### వన్ టౌన్ సిఐ చాంద్ బాషా



మదనపల్లి సెప్టెంబర్ 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలలో మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. మదనపల్లె యూత్ కరాటే క్లబ్ కార్యాలయంలో కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పోటీలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వన్ టౌన్ సిఐ చాంద్ బాషా హాజరయ్యారు. విద్యార్థులకు మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మరక్షణ విద్యలో శిక్షణ ఇవ్వడానికి అభినందించారు. వన్ టౌన్ సిఐ చాంద్ భాషా చేతుల మీదుగా బెల్ట్, సర్టిఫికేట్లు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఆత్మరక్షణ విన్యాసాలు ఆకట్టు కున్నాయి. వాటిని సిఐ చాంద్ బాషా ఆసక్తిగా తిలకించారు. ఇలాంటి వాటి ద్వారా మహిళలు, విద్యార్థులలో అత్మ విశ్వాసం పెరుగుతుందని సిఐ చాంద్ బాషా కితాబునిచ్చారు. ఎంతో ప్రతిభ సాధించిన విద్యార్థులను అభినందించారు. ప్రతి విద్యార్థిని ఆత్మ రక్షణ విద్య అభ్యసించాలని సూచించారు. బ్రౌన్ బెల్ట్ నలుగురు, పర్పుల్ బెల్ట్ 8 మంది, గ్రీన్ బెల్ట్ నలుగురు, ఆరెంజ్ బెల్ట్ నలుగురు, ఎల్లో బెల్ట్ నలుగురు విద్యార్థులు, జూనియర్ ఎల్లో బెల్ట్ 12 మంది విద్యార్థులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కరాటే బ్లాక్ బెల్ట్స్ టీ.మహేశ్వర్,ఎస్ మొహమ్మద్ ఐమాన్, ఎస్ మోహిబుల్ రెహ్మాన్, ఎస్ కాలేషా మస్తాన్, ఎస్. మహమ్మద్ ఉమర్, కె లాస్య, టి తేజిత్ కరాటే విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ ఇరుకల పరమేశ్వరి అమ్మవారి దేవి శరన్నవరాత్రి మహోత్సవం ఏర్పాట్లు

### ఉత్సవ విశేషాలను తెలిపే బ్రోచర్
### ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు, సెప్టెంబర్ 30(తరణం బ్యూరో )సింహపురి వాసులచే తొలి పూజలందుకునే శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవి శరన్నవరాత్రి మహోత్సవములు ఘనంగా నిర్వహించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు.శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవి శరన్నవరాత్రి మహోత్సవములు అక్టోబర్ 3 నుండి 12 వ తేదీ వరకు నిర్వహించనున్న దృష్ట్యా నెల్లూరు ఆర్డీఓ మలోల ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో సన్నాహాక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..దేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు విశేషంగా భక్తులు హాజరవుతారని అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆధ్యాత్మిక భావన దెబ్బతినకుండా, అమ్మవారి దర్శనం సంపూర్ణంగా జరిగిందని భక్తులు సంతృప్తిని వ్యక్తం చేసేవిధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఇందుకుగాను వట్టూరు సురేంద్ర యాదవ్ చైర్మన్ గా ఉత్సవ కమిటీను ఏర్పాటు చేశామన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు పదవిగా భావించకుండా బాధ్యతగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. నిరంతర మంచినీటి వసతి సౌకర్యం, అంతరాయం లేని విద్యుత్ సౌకర్యం, క్యూ లైన్లలో తోపులాటలు జరగకుండా నిరోధించడం తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ విశేషాలను తెలిపే బ్రోచర్ ను ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులుపై దసరా అక్రమ వసూళ్లు

### డెలివరీ బాయ్స్ వేధింపులు
### ఆవేదన వ్యక్తం చేస్తున్న పేద,మధ్యతరగతి ప్రజలు
### పట్టించుకోని అధికారులు



విశాఖపట్నం.సెప్టెంబర్30,తరణం ప్రతినిధివిశాఖ మహానగరం లో గ్యాస్ డెలివరీ బాయ్స్ హవా నడుస్తుంది.గ్యాస్ ఇంటికి డెలివరీ చేసే సమయంలో దసరా మామూలు అంటూ అక్రమ వసూళ్లు చేస్తున్నారు. గ్యాస్ ను వినియోగదారులకు సరఫరా చేసే సమయంలో అదనంగా ఎటువంటి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదని సంబంధిత అధికారులు చెబుతున్నప్పటికీ అది ఎక్కడ అమలు కావటం లేదు.అధికారులు తూతుమంత్రంగా ప్రకటనలు జారీ చేస్తున్నారు తప్పితే అక్రమంగా గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసే బాయ్స్ అక్రమ వసూళ్ళ ను పూర్తిగా పట్టించుకోవడం లేదు. విశాఖపట్నం జీవీఎంసీ పరిధిలో కొన్ని గ్యాస్ ఏజెన్సీ ద్వారా గ్యాస్ డెలివరీ చేసే గ్యాస్ బాయ్స్ అదనంగా డెలివరీ చార్జీలను వసూలు చేస్తున్నారు.ఇది చాలదా అన్నట్లు ప్రస్తుతం ఇంటింటా దసరా మామూలు పేరిట అక్రమ వసూలు చేస్తున్నారు. పట్టణంలో శనివారం ఒక గ్యాస్ బాయ్ డెలివరీ చేసినప్పుడు దసరా మామూలు వంద రూపాయలు ఇవ్వాలంటూ డిమాండ్ చేసి మరి వసూలు చేశాడని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత వినియోగదారులు రూ.50/- దసరా మామూళ్లు తీసుకోండి అంటే ససేమేరా అంటూ వంద రూపాయలు ముక్కు పిండి వసూలు చేశారు.ఇప్పటికే పెరిగిన ధరలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు విలవిలాడుతుండడంతో ప్రస్తుతం వారికి ఈ అక్రమ దసరా మామూళ్లు ఆవేదన మిగులుస్తుంది.జీవీఎంసీ, మునిసిపాలిటీ పరిదే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా గ్యాస్ ను డెలివరీ చేసే బాయ్స్ అదనంగా డబ్బులు వసూలు చేస్తూ,ప్రస్తుతం దసరా మామూలు అంటూ 100 రూపాయలు వసూలు చేస్తున్నారు.ఇవ్వకపోతే గ్యాస్ డెలివరీ సకాలంలో ఇవ్వకుండా కక్ష తీర్చుకుంటారని వినియోగదారుల భయపడుతున్నారు.ఇళ్లకు సకాలంలో రావలసిన గ్యాస్ సిలిండర్ లు ఇవ్వకుండా, ఆలస్యం చేస్తూ అవి హొటళ్ల కు,ఇతరులకు సరఫరా చేస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్యాస్ డెలివరీ చేస్తున్న బాయ్స్ అక్రమ వసూళ్లను అదుపు చేయాలని,దసరా మామూళ్ల పేరిట జరిగే వేధింపులు ఆపాలని వినియోగదారులు అంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.

# కలిసికట్టుగా అభివృద్ధి బాటలో నడవాలి



ఒంటిమిట్ట సెప్టెంబర్ 30 తరణం విలేఖరి రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యంను, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు లను ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నాయకులు ఆదివారం రాయచోటి లో మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి శాలువలు కప్పి పుష్ప మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఒంటిమిట్ట మండలంలోని అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని కలిసికట్టుగా అభివృద్ధి బాటలో నడవాలని ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం మండల కూటమి టిడిపి నేతలకు సూచించారు. ఒంటిమిట్ట మండలంలోని డెవలప్మెంట్ మీద ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చర్చించడం జరిగిందన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం పోవాలని ఇన్చార్జి ఆదేశించడం, వీరబల్లి మండలం వేల్పుల మిట్ట నుండి చింతరాజుపల్లి వరకు తారు రోడ్డు వేయడం జరుగుతుందని త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ విషయం మీద మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజలందరూ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం, సుగవాసి ప్రసాద్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, చింతరాజుపల్లి సర్పంచ్ ప్రతినిధి రమణ, ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్తి సుబ్బరాయుడు, ఎంపీటీసీ సుంకేసుల భాష, యువ నాయకుడు ముద్దుకృష్ణారెడ్డి, శంకర్ దాదా, దినేష్, చెన్నయ్య , పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు .



01.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 9/30/2024 6:51 PM Page 4



# ఫ్యాన్‌ను వీడి సైకిల్ ఎక్కుతున్న వైకాపా నేతలు

**తెదేపా పార్టీకి మద్దతు పలుకుతున్న ముస్లిం మైనార్టీ నాయకులు**

**వైకాపా కంచుకోటలను బద్దలు కొడుతున్న మేడా విజయ శేఖర్ రెడ్డి**

**నా రాజకీయ ప్రయాణం నారా లోకేష్ తోనే**

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి**





రాజంపేట/ నందలూరు. సెప్టెంబర్.30 (తరణం ప్రతినిధి)నందలూరు మండలం టంగుటూరు గ్రామంలో ఉన్నటువంటి వైకాపా నాయకులు గుజ్జల ఈశ్వరయ్య, అల్లబకాష్ అనుచరులు వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి సమక్షంలో సుమారు 40 కుటుంబాలకు చెందినవారు తెదేపా పార్టీలో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి వారిని మేడా విజయ శేఖర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూగత సార్వత్రిక ఎన్నికల్లో టంగుటూరు గ్రామంలో 400 పైబడి ఓట్లు టిడిపికి తక్కువ రావడం జరిగిందని, దానిని సమం చేసుకుని రాబోయే ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో ఏకపక్షంగా గెలిపించుకోవాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నారా లోకేష్ ను ముఖ్యమంత్రి చేయాలంటే అందరినీ కలుపుకొని వైకాపా పార్టీకి రాబోయే ఎలక్షన్లలో బరిలో అభ్యర్థి లేని పద్ధతిగా ఎదుర్కొంటాం అని తెలిపారు. టంగుటూరు గ్రామంలో ఏకగ్రీవంగా ఎంపీటీసీ సర్పంచ్ చేసి టంగుటూరుని అభివృద్ధి చేస్తామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని ప్రజలంతా ఆదరిస్తున్నారని తెలిపారు. టంగుటూరు గ్రామమే కాకుండా నందలూరు మండలాన్ని ఒక తెలుగుదేశం పార్టీ కంచుకోటగా నిర్మిస్తామని రాబోయే ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గంలో ఏ అభ్యర్థికి టికెట్ ఇచ్చినా అతను గెలపొందాలంటే ఒక నందలూరు మండలంలోని 8 వేల నుండి 10 వేల వరకు మెజార్టీని వచ్చే రీతిలో ఇప్పటి నుంచే పునాదులు వేస్తున్నామని తెలిపారు. ఇది స్వార్థం కోసం కాదని, కేవలం పార్టీ మీద ప్రేమతో పార్టీ మీద అభిమానంతో ఆయన ఉన్నంతవరకు పార్టీ వెనక పడకూడదు అనే ఒక ఆశతో ముందుకు వెళ్తున్నానని వైకాపా నుండి వచ్చిన నాయకులు మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మి నరసయ్య, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, తెర వెనక ఉండి మద్దతు ఇస్తూ ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. బావజలం ఉన్న అందరిని కలుపుకొని రాబోయే రోజుల్లో విజయడంక మోగించి తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి 20 సంవత్సరాల వరకు నందలూరు మండలంలో వైకాపాను భూపాతాలానికి అనగతొక్కడానికి తెదేపా పార్టీ పునాదులు బలంగా వేస్తున్నామని తెలిపారు. మాకు ఏకైక నాయకుడు నారా లోకేష్ బాబు అని, మేము రాజకీయాల్లో ఉన్నంతవరకు మేము రాజకీయాల్లో కొనసాగే అంతవరకు నారా లోకేష్ తోనే పని చేస్తామని ఉన్నారు. అది కాని రోజు వేరే పని చేసుకుంటామని రాజకీయాల్లో కొనసాగే పరిస్థితి ఉండదని తెలిపారు.ఇది పత్రికా ముఖంగా మీడియా పరంగా వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఆయన పూజించే శివుడు సాక్షిగా మాట ఇస్తున్నానని తెలిపారు. పదవులు కోసమో నా స్వార్థం కోసం నేను ఎప్పుడు రాజకీయాలు చేయలేదని, మాట ఇస్తే వెనక్కి పోయే నైజం నాది కాదని, అబద్ధాలు చెప్పే నైజం నాది కాదని, ముందు ఒక మాట వెనక ఒక మాట చెప్పే పద్ధతి కాదని కేవలం పసుపు జెండా పసుపు కండువా నారా లోకేష్ ఇదే మా ఆశయం ఇదే మా పద్ధతి ముందు ముందు రాజంపేట నియోజకవర్గంలో ఇదే కొనసాగు ఉందని , తెలుగుదేశం జెండా రెపరెపలాడాలని రాజంపేట ప్రజలందరూ తెదేపా పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భువన బోయిన లక్ష్మీనరసయ్య, మాజీ ఎంపీపీ, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, మదన్ మోహన పురం సర్పంచ్ చుక్కా యానాది, కోనాపురం ఉపసర్పంచ్ పుల్లయ్య, తెదేపా పార్టీ నాయకులు కొండయ్య, మాజీ నీటి సంఘం అధ్యక్షులు కొండయ్య,కడప శ్రీనివాసులు, చింతకాయలపల్లి విద్యా కమిటీ చైర్మన్ తోకల వెంకట రమణ,మునగ హరి, టంగుటూరు హరి,తోట కృష్ణయ్య, శేఖర్ టంగుటూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభం

**ప్రారంభించిన డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, మండల నాయకుడు మదనమోహన్**



లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 30 తరణం విలేఖరిమండలంలోఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా మండల టిడిపి కార్యాలయం కింద నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ బండి నరేష్, అపార్ట్మెంట్ యజమాని చెల్లు శ్రీనివాస యాదవ్ ఆహ్వానం మేరకు రవాణా శాఖ, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు . మండల పార్టీ ఆఫీసులో కార్యకర్తల సమావేశంలో, నీరు, రోడ్లు , నూతన పెన్షన్లు, చర్చించి అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు . కోనంపేట నుంచి రాయచోటికి వెళ్లేటటువంటి ప్రధాన రహదారి చాలా సమస్యగా ఉ ందని ఆ రోడ్డు గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లామని, ఆయన కూడా కాంట్రాక్టర్ తో మాట్లాడుతున్నాడని రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని తెలియజేశారు .ఈ కార్యక్రమంలోమండల యువ నాయకుడు యనమల మదన్మోహన్, రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి ఎస్ఎండి షఫీ నాయక్, బ్యాంక్ మేనేజర్ బండి నరేష్, కావలి ఆంజనేయులు ఆదిమూలం రెడ్డి శేఖర్, టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్ గురు స్వామి వెంకటేష్ కట్టమీద ఆంజనేయులు సుంకర వెంకటరమణ కుర్ర సునీల్, చిట్లూరు చలపతి , చిన్న అంజి,నజీర్, వట్టికాల్లా వెంకటరమణ,భాస్కర్, టిడిపి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణాంధ్ర 2047 పై ప్రజలకు అవగాహన

**- ప్రజాభిప్రాయ సేకరణలో అందరూ పాల్గొనాలి**

**- ఎవరికి ఎలాంటి నష్టము ఉండదు**

**- తమ సూచనలను, సలహాలను ప్రభుత్వానికి అందించడం గర్వకారణం**

**- తమ వంతు కర్తవ్యం గా ప్రభుత్వం చేపట్టే నూతన కార్యక్రమాలలో పాల్గొనాలి**

**- ప్రతి ఒక అంశంపై అందరూ అవగాహన కలిగి ఉండాలి**



ఒంటిమిట్ట సెప్టెంబర్ 30హాతరణం విలేఖరి హాఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న స్వర్ణాంధ్రహా 2047హా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని కడప జిల్లా ఒంటిమిట్ట మండలానికి చెందిన చింతరాజుపల్లి హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బల్లపాల ప్రభూషణ సోమవారం చింతరాజుపల్లి హరిజనవాడ గ్రామంలో నిర్వహించారు. వారు గ్రామంలోని ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఉన్న అంశాలను ఒకదాని తరువాత మరొకటిహాచక్కగా వివరించారు. మీ విజన్ – మా మిషన్, కలిసికట్టుగా ఆంధ్రప్రదేశ్ను పునరుద్ధరిద్దాం అంటూ ప్రభుత్వం ఈ సర్వే చేపట్టిందని అన్నారు. స్వర్ణాంధ్రహా 2047 కోసం మీ ఆలోచనలను ప్రభుత్వం ఆహ్వానిస్తున్నదని వారికి వివరించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ కోసము ఏమిటని, ఆర్థిక అభివృద్ధికి కీలక రంగాలు,, జీవన ప్రమాణాల పెంపు, సుస్థిర పర్యావరణానికి అనుకూలమైన వృద్ధి, వృత్తి నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు, పాలన మెరుగుపరచడం ఎలా, మహిళా సాధికారత అంశము, రైతులు జీవన ప్రమాణాలు పెంపొందించడానికి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి, ఆంధ్రప్రదేశ్లోని బలహీన వర్గాల సమగ్రాభివృద్ధికి ఊతం ఇవ్వడానికి ఏ అంశాలను చేపట్టాలి, 2047 నాటికి జాతీయ మరియు ప్రపంచ వేదికలపై ఆంధ్రప్రదేశ్ ఎలాంటి పాత్ర పోషించాలని మీరు అనుకుంటున్నారు, ఇంకా ఏవైనా సూచనలు సలహాలు ఇవ్వదలచిన వారు ఇవ్వమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాప్రాయ సేకరణ చేపడుతున్నదని వారికి వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రజాభిప్రాయాన్ని వెల్లడించాలని, దీనివల్ల ఎవరికి ఇబ్బందికరంగా ఉండదని వారు ప్రజలలో చైతన్యాన్ని కలిగించారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రభుత్వం చేపట్టే వినూతన కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వారికి తెలిపారు.

# కడప బెంగళూరు రైల్వే లైన్ పనులు ప్రారంభించాలి

**చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ మొరవ పనులు వెంటనే పూర్తి చేయాలి**

**మదనపల్లి చెంబకూరు రోడ్డు వెడల్పు చేయాలి**

**సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె మురళి**




మదనపల్లి సెప్టెంబర్ 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధిపై సిపిఐ జిల్లా సమితి పిలుపులో భాగంగా సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే మురళి మాట్లాడుతూ గతంలో యూపీఏ ప్రభుత్వంలో కడప నుండి రాయచోటి, మదనపల్లి మీదుగా బెంగళూరు రైల్వే లైను నిర్మాణానికి అనుమతులు జారీ చేసిన,అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వాటా చెల్లించినప్పటికీ నేటి కూడా అది అమలు కు నోచుకోలేదన్నారు.గతంలో వైసిపి ప్రభుత్వం ఈ రైల్వే లైన్ అలైన్మెంట్ పూర్తిగా మార్చారని,టిడిపి కూటమి ప్రభుత్వమైన రైల్వే లైన్ యదా విధంగా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. మదనపల్లి ప్రజల దాహార్తిని తీర్చడానికి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం చేపట్టి, పది సంవత్సరాలు గడిచిన కేవలం మొరవ పనులు పూర్తి చేయలేని దుస్థితిలో పాలక ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. మదనపల్లి నియోజక వర్గంలో మదనపల్లి నుండి రామసముద్రం వరకు నియోజకవర్గంలో సగభాగం ఉన్నప్పటికీ మదనపల్లి నుండి చెంబకూరు రోడ్డు చాలా ప్రమాదకరమైన మలుపులతో రోజువారి ప్రమాదాలకు జరుగుతున్న ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదన్నారు. కావున మదనపల్లి చెంబకూరు మరియు మదనపల్లి నిమ్మనపల్లి రోడ్లు విస్తరణ చేయడంలో మదనపల్లి శాసన సభ్యులు చొరవ తీసుకుని రోడ్డును విస్తరణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు తిరుమల,సూరి,రెడ్డి, శోభ చంద్ర లు పాల్గొన్నారు.

# సోమిరెడ్డి పల్లెలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ లిమిటెడ్ రెండవ మహాసభ





బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 30(తరణం విలేఖరి) : రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న బ్రహ్మంగారి మఠం రైతు ఉత్పత్తిదారుల సంస్థ లిమిటెడ్ రెండవ మహాసభ కార్యక్రమాన్ని సోమిరెడ్డి పల్లె గ్రామంలో ఘనంగా నిర్వహించారు. రైతుల భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ సంస్థలో ఇప్పటివరకు 310 మందికి పైగా రైతులు సభ్యత్వం తీసుకున్నారు. ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్టి కె.చలపతి మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల సంస్థలో సభ్యత్వం తీసుకున్న రైతులకు చిన్న రైతుల వ్యాపార సహకార సంస్థ (యస్.యఫ్.ఏ.సి.) షేర్ల రూపంలో షేర్స్ అదనంగా ఇస్తుంది. ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఇండస్ఇండ్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్ క్రాంతి కుమార్ రెడ్డి మాట్లాడుతూ పొదుపులు వాటి ఉపయోగాల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో బ్రహ్మంగారి మఠం రైతు ఉత్పత్తిదారుల సంస్థ కోశాధికారి బసిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో సంస్థ ఖర్చులు, కొనుగోలు మరియు అమ్మకం ద్వారా వచ్చిన లాభాలు తెలియజేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అందుకోవలసిన లక్ష్యాల గురించి సంస్థ సభ్యులకు తెలియజేశారు. అలాగే మా సంస్థ ద్వారా రైతులకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, టార్పాలిన్ పట్టలు, పవర్ స్ప్రేయర్స్, చార్జింగ్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్స్, సోలార్ ఫెన్సింగ్ మిషన్స్, వ్యవసాయ పనిముట్లు మొదలగునవి తక్కువ ధరలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సువెన్ ఆగ్రో ఫార్మ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కొండారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ పామాయిల్ సాగు చేసి మంచి లాభాలను పొందాలని తెలియజేశారు. బద్వేల్ లో

ఉన్న సెంచరీ ప్యానల్స్ లిమిటెడ్, ప్లాంటేషన్ మేనేజర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జామాయిల్ చెట్లను సాగు చేస్తే మా సంస్థ ఎక్కువ ధరకు కలపను అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేస్తామని తెలియజేశారు. కిసాన్ అగ్రిమాల్ టీమ్ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల వ్యవసాయ పరికరాలను తక్కువ ధరకు అందిస్తామని తెలియజేశారు. ఈ మహాసభ కార్యక్రమంలో రిటైర్డ్ డాక్టర్ మార్కారెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ సిబిబిపోబియం సతీష్, ఆర్.సి. జయదేవ్, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, ఖాజీపేట సీఈఓ లు పాల్గొన్నారు. సంస్థ చైర్మన్ పెద్ద సిద్ధారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాసులు, కోశాధికారి బసిరెడ్డి రామచంద్రారెడ్డి, కార్యదర్శి శారద, డైరెక్టర్స్ మరియు 300 మంది పైగా రైతులు, సభ్యులు పాల్గొని మహాసభను విజయవంతంగా నిర్వహించారు.

# ఒంగోలు చేరిన రామన్న-వెంకన్న మహా పాదయాత్ర

## త్రివేణి అధినేత వీరేంద్ర చౌదరిని సత్కరించిన..పుట్ట వినయకుమార్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (తరణం ప్రతినిధి):త్రివేణి విద్యా సంస్థల చైర్మన్, గొల్లపూడి వీరేంద్ర చౌదరి 2004 ఏడాది నుండి ప్రతీ లీపు సంవత్సరం (నాలుగేళ్లకు ఒకసారి) భద్రాచల రామయ్య సన్నిది నుంచి తిరుమల శ్రీవారి సన్నిదికి పాదయాత్ర సాగిస్తున్నారు. ఈ క్రమంలోనే సెప్టెంబర్18, 2024 పౌర్ణమి నాడు 7వ సారి మహా పాద యాత్ర ప్రారంభించి ఒంగోలు సమీపంలోని వారి స్వగ్రామమైన దొడ్డవరానికి చేరుకున్నారు. ఈ క్రమంలో శేరిలింగంపల్లికి చెందిన ప్రముఖ యోగ శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్ త్రివేణి సిబ్బందితో కలసి వారి అధినేత గొల్లపూడి వీరేంద్ర చౌదరిని సత్కరించి, అభినందనలు తెలిపారు. వారి యోగక్షేమాలు తెలుసుకోని, తిరుమల వరకు వారి పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం వీరేంద్ర చౌదరి యాత్రా బృందంతో కలసి ఏడు వేల అడుగులు పాదయాత్ర చేశారు. శ్రీవారి కటాక్షంతోనే మాహా పాదయాత్రలో భాగస్వమ్యం అయ్యామని, ఈ అవకాశం కల్పించిన త్రివేణి బృందానికి కృతజ్ఞుతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా ఉ పాధ్యక్షులు గడీల శ్రీధర్ గౌడ్, త్రివేణీ సీఆర్ఓలు సాయి నర్సింహా రావు, వెంకట్రావు, ఏసీఆర్ఓలు నరేష్, సతీష్, ఇంచార్జీలు రామకృష్ణ, కోటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# బధిరులకు చేయూతనందించాలి

## .డాక్టర్ శ్రీధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, సెప్టెంబరు 30 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంబధిరులపై సానుభూతిని చూపించటం కంటే చేయూతనందించాలనిప్రముఖ చందానగర్ లోని మిగతా దంత వైద్యశాల ప్రోప్రైటర్ దంత వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్రెడ్డి అన్నారు. ప్రపంచ చెవిటి,అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని చందానగర్ పరిధిలోని న్యూగుడ్ షెపర్డ్ చెవిటి, మూగ పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో స్మిత దంత వైద్యశాల సారథ్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి మందులు, పేస్టులు, బ్రెజ్లను అంద జేశారు. ఈ సందర్భగాడాక్టర్ శ్రీధర్ రెడ్డి, కన్వీనర్ తాడిబోయిన రామ స్వామియాదవ్ మాట్లాడుతూ..బధిరులు తమ భావాలను సంకేతాలద్వారా వ్యక్తం చేస్తారని, వారికి మనం సానుభూతిని చూపించే కంటే వారికి చేయూతనివ్వడం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో న్యూగుడ్షెవర్డ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ మెర్సి, ఉపాధ్యాయురాలు శోభ, ఫ్రెండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, కౌండిన్యశ్రీ, నందూరివెంకటేశ్వరరాజు, అమ్మయ్య చౌదరి, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా సిపిఆర్ శిక్షణ శిబిరం





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గుల్మొహర్ పార్క్ కాలనీలోని పార్కునందు వాకర్స్, కాలనీ వాసులకు సీపీ ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో సిటిజన్ హాస్పిటల్, నల్లగండ్ల వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ దీపక్ (ఎమర్జన్సీ సర్వీసెస్) విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ..మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవము గుండె. ఇది శరీరంలో ఛాతి, ఊపిరితిత్తుల మధ్య ఉంటుంది, గుండె ఆక్సిజన్, పోషకాలను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా చేస్తుంది. అయితే మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల వలన ప్రస్తుతం వయస్సు, లింగభేదంతో సంబంధం లేకుండా చాలామందిలో గుండె సంబంధిత సమస్యలు ఎక్కువవుతున్నాయి. ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉన్న యువతలో కూడా ఆకస్మిక గుండెపోటు రావడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్న విషయం. గుండెలోని రక్తనాళాలలో బ్లాకులు (పూడికల) వల్ల రక్తప్రసరణకు అవరోధం ఏర్పడుతుంది. ఈ కారణంగా రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేకపోతుంది. దీని ఫలితంగా గుండెపోటు (హార్ట్ ఎటాక్) వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) తెలిసి ఉండాలి. ఎవరైనా గుండెనొప్పితో ఇబ్బంది పడుతూ ఉంటే ఫస్ట్ ఎయిడ్ చేసేముందు అంబులెన్స్ కు ఫోన్ చేయాలి. తరువాత ఆస్పిరిన్ టాబ్లెట్ వేయాలి. అప్పుడు కరోనరీ ఆర్థరీస్ లో బ్లడ్ క్లాట్స్ అనేవి బ్రేక్ డౌన్ అవుతాయి. దాంతో బ్లడ్ ఫ్లోకి ఎటువంటి ఇబ్బంది కలుగదు. దీంతో ఎటువంటి ప్రాణహాని జరుగదు. ఒకవేళ మీరు డ్రైవింగ్ చేసే సమయంలో గుండె నొప్పిగా అనిపిస్తే వెంటనే డ్రైవింగ్ చేయడం ఆపివేయాలి. ఎప్పుడైతే హార్ట్ ఎటాక్ ఎదుర్కొన్న వ్యక్తి ఊపిరి తీసుకోలేక పోతున్నాడో లేక పల్స్ అందడంలేదో అప్పుడు సిపిఆర్ ప్రక్రియ చేయాలి. సిపి ఆర్ అంటే కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్ ని ఎప్పుడైతే నిర్వహిస్తారో రక్త సరఫరా జరిగి, కొంత సమయం ప్రాణాలతో ఉండగలరు.సిపిఆర్ నిర్వహించేటప్పుడు కేవలం మీ చేతులను మాత్రమే గట్టిగా పుష్ చేయాలి. ఛెస్ట్ మధ్యభాగంలో పుష్ చేసేటప్పుడు కొంత వేగంగా పుష్ చేయాలి. నిమిషానికి వంద నుండి నూట ఇరవై కంప్రెషన్ల వరకు చేయవచ్చు. ఇదే విధంగా అంబులెన్స్ వచ్చే వరకు లేదా మెడికల్ హెల్ప్ అందేవరకు చేయవచ్చు. ఇలా చేసి ప్రాణాలను కాపాడవచ్చు. కావున దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండటం చాలా అవసరం"అని తెలిపారు. " గుండెపోటు లక్షణాలు, గుండెలో ఆకస్మికంగా నొప్పి రావడమే కాక, అది మెడ వరకు పాడుతుంది. ఆకస్మిక మైకము, వికారముతో చెమటలు పట్టి శరీరమంతా చల్లగ అయిపోతుంది. ఊపిరి తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతుంటారు. ఛాతిలో నొప్పి ప్రారంభమై ఎడమచేయి, ఎడమ దవడ, కుడిచేతి వరకు ఈ నొప్పి వ్యాపిస్తుంది. గుండె సంబంధిత సమస్యలు ఉంటే, గుండె సాధారణం కంటే ఎక్కువ కొట్టుకుంటుంది" అని తెలిపారు. "ఆరోగ్యమే మహా భాగ్యము" ఆరోగ్యకరమైన ఆహారము, శరీరానికి అనువైన వ్యాయామం, దురలవాట్లకు దూరంగా ఉండటం అనే అలవాట్లు గుండె ఆరోగ్యానికి రాచబాట వేస్తాయి. కావున ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే రక్తపోటు మూత్రపిండాల వ్యాధులు, దంత వ్యాధులు, మధుమేహం మరియు కొలస్ట్రాలను నియంత్రణలో పెట్టుకోవాలి. ధూమపానము, మద్యపానము మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలి. నిత్య వ్యాయామం, నడక, మెడిటేషన్ ఒక నలభై నిమిషాలు చేయాలి. ప్రతిరోజు తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, చేపలు, సీజనల్ ఫ్రూట్స్, నట్స్ మరియు డ్రై ఫ్రూట్స్, మొలకలతో పాటు పీచు, క్యాల్షియం అధికంగా ఉన్న ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. కనీసం ఐదు నుండి ఆరుగంటలు నిద్ర పోవాలి. ఈ విధమైన జాగ్రత్తలు తీసుకున్న యెడల గుండెపోటుకు దూరంగా ఉండవచ్చు"అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ సంయుక్తంగా సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. దాని యొక్క ప్రధాన ఉద్దేశ్యం వ్యాధి రాకుండ గుండెను ఆరోగ్యంగా చూసుకోవడం, వ్యాధి రాకుండ ప్రజలలో అవగాహన కల్పించడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు షేక్ ఖాసిం, ఎస్. ఆనంద్, మోహన్ రావు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రామారావు , కృష్ణమూర్తి, ఇమామ్, హస్పిటల్ ప్రతినిధి జాకీర్ హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించిన..కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్



శేరిలింగపల్లి, సెప్టెంబర్ 30 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండ పూర్ డివిజన్ మార్తాండ్ నగర్ కాలనీలో రోడ్ల నిర్మాణంను పరిశీలించారు. ఆదివారం డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్ కాలనీలో 12.5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ..సిసి రోడ్ల నిర్మాణంలో అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రతి కాలనీలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణంకు తగిన చర్యలు తీసు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# లారీ యజమానుల సమస్యలు పరిష్కరించాలి

## సి.అంజిరెడ్డి



పఠాన్ చేరు, సెప్టెంబర్ 30 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గానికి చెందిన లారీ అసోసియేషన్ అధ్యక్షులు అంజిరెడ్డి రాష్ట్రంలో లారీ యజ మానులు ఎదుర్కొంటున్నసమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజిరెడ్డి కోరారు. ఆదివారం పెద్దపల్లి లారీ అసోసియేషన్ కార్యాల యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..స్క్రాప్ పాలసీ, త్రైమాసిక పన్ను విధానం, పర్మిట్, స్థానిక లారీలకు బీమా సొమ్ము తగ్గింపు, 15 ఏళు దాటిన వాహనాలకు ఫిట్నెస్ తగ్గింపు తదితర అంశాలపై నాయకు లు చర్చించారు. సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. నాయకులు శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, షేక్ అబ్దుల్, బూత్కూరి తిరుపతి, పి.శ్రీనివాస్, జహంగీర్, ఆఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ చెవిటి అవేర్నెస్ వారోత్సవాలు



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రపంచ చెవిటి అవేర్నెస్ వారోత్సవాలు పుర స్కరించుకొని చందానగర్ పరిధిలోగల, న్యూ గుడ్ షెఫర్డ్స్ చెవిటి మూగ పాఠశాల నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ చెవిటి అవేర్నెస్ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చందానగర్ లోని స్మిత దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, మందులు, పేస్టులు, బ్రష్షులు, అందజేసి, దంత సంరక్షణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ.. వినికిడి లోపం పుట్టుకతో లేదా ఎప్పుడైనా రావచ్చునని, ఒకటి లేదా రెండు చెవులలో వినికిడి లోపము సంభవించవచ్చును. అని, వినికిడి లోపం తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఉండవచ్చు అని అన్నారు. వినికిడి లోపాలు జరగడానికి ముఖ్య కారణాలు జన్యు శాస్త్రం, వృద్ధాప్యం, పెద్ద శబ్దాలకు గురికావడం. కొన్ని అంటువ్యాధుల వలన, పుట్టుకతో వచ్చే సమస్యల వలన, చెవికి గాయాలు అవడం వలన, కొన్ని మందులు లేదా టాక్సిన్స్ వలన, వినికిడి లోపం రావచ్చని, శాస్త్రజ్ఞులు చెబుతున్నారని అన్నారు. పరీక్షలో కనీసం 25 డేసిబుల్స్ వినలేదని కనుగొన్నప్పుడు, వినికిడి లోప నిర్ధారణ జరుగుతుంది అని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య సమస్యలు మెరుగుపరచడం ద్వారా, సగం వినికిడి లోపాన్ని నివారించవచ్చు. బదిరిలు తమ భావాలను సంకేతాల ద్వారా వ్యక్తపరుస్తారు. మన దేశంలో బదిరిలు అందరూ ఇండియన్ సైన్ లాంగ్వేజెస్, రీజినల్ సైన్ లాంగ్వేజెస్ ఉపయోగించుకొని విద్యను అభ్యసించుచున్నారు. బదిరిలకు సానుభూతిని చూపించడం కంటే, చేయూతనందించడంలో వారు ఎంతో సంతృప్తిని పొందుతారు అనడంలో అతిశయోక్తి లేదు. ఐక్యరాజ్య సమితి వారు ఈ లాంగ్వేజ్ ని గుర్తింపు తేవడానికి ఈ వారాన్ని సైన్ లాంగ్వేజెస్ వారోత్సవంగా నిర్వ హిస్తున్నారని పేర్కొన్నారు. బధిరులందరూ ఈ సైన్ లాంగ్వేజెస్ ని ఉప యోగించుకొని ఇష్టపడి కష్టపడి చదువుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకున్నారు. ఆనంతరం వారికి పండ్లు, బిస్కెట్లు, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి మెర్సి, ఉపాధ్యాయురాలు శోభ, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, అమ్మయ్య చౌదరి, శ్రీనివాస యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# 30 పోలీస్ ఆక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



నిర్మల్ సెప్టెంబర్ 30(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, పోలీసు యాక్ట్ అమలుఅవుతుందని ఎస్పీ డా.జి.జానకి షర్మిల అన్నారు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) 30, పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మెదక్ జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

## మెదక్ జిల్లా ఎస్.పి శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి



(మెదక్ జిల్లా) సెప్టెంబర్ 30 (తరణం బ్యూరో)మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (అక్టోబర్ 01 వ తేది నుండి 31 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్.పి శ్రీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

# కరాటే ఛాంపియన్షిప్ లో బీర్నంది విద్యార్థులు



ఖానాపూర్ సెప్టెంబర్ 30(తరణం బ్యూరో )నిర్మల్ లో జరిగిన చుక్క ధర్మారాజ్ మెమోరియల్ కరాటే ఛాంపియన్షిప్ ఖానాపూర్ మండలం లో ని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, బీర్నంది కి చెందిన 8వ తరగతి విద్యార్థులు యం.నాగచైతన్య గోల్డ్ మెడల్,పి.శివకుమార్,బి.రిశ్వంత్,కే.రంజిత్ లు సిల్వర్ మేడల్స్ సాధించారని హెచ్ ఎం జి .ఎల్ వి ప్రసాద్ ఎం మనోహర్ కరాటే మాస్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎ ఎ పి సి చైర్మన్ నీల, ఉపాధ్యాయులు అంబటి గంగన్న, మంత్రి ప్రకాష్, పి నారాయణ గ్రామస్తులు తదితరులు అభినందించారు.

# మూడు లక్షల ఎల్ఓసి అందచేసిన..ఎమ్మెల్యే జిఎంఆర్



పఠాన్ చేరు, సెప్టెంబర్ 30 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలో ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడం లో సీఏం సహాయనిధి అండగా నిలుస్తోందని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పఠాన్ చేరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన వి.శివయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన మూడు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి నీ శివయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు బీసీ వెల్ఫేర్ కాటమయ్య సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన



ఖానాపూర్ సెప్టెంబర్ 30(తరణం బ్యూరో ) గీతా కార్మికులను ఆదుకోవడమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కాటమయ్య సంస్థను ఏర్పాటు చేసి గౌడ కులస్తులకు దగ్గరయ్యాడు ఈ మేరకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ గ్రామంలో ఖానాపూర్ కడెం పెంబి మండలాలకు చెందిన గీత కార్మికులు సుమారు 250 మందికి అవగాహన కల్పించారు గత అనేక సంవత్సరాలుగా ప్రమాద బారిన తాడిచెట్టు పై నుండి పడి మృత్యువు పాలైన సంఘటనలు కోకొల్లలు వీటి నుండి తప్పించేందుకు ఆరు రకాల పరికరాలతో కిట్టు ను తయారు చేయించి గీతా కార్మికులకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారుకిట్టులో గాడు నడుం పట్టి బెల్టు మేకు లాకులు త్రాడు కెరబెన్స్ సేఫ్టీ బెల్ట్ పనిచేసే విధానాలను క్లుప్తంగా అవగాహన కల్పించారు కాటమయ్య రక్షణ సంస్థ లో జరిగిన ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా గీత కార్మిక సంఘ ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ సంతోష్ గౌడ్ దిలావర్పూర్ గౌడ కులాల సంఘ అధ్యక్షుడు చెక్కుల రాజేశ్వర్గౌడ్ తో పాటు ఖానాపూర్ కడెం పెంబి మండలాలకు చెందిన కులస్తులు పాల్గొన్నారు

# నా ప్రాణం కన్నా. భారతదేశానికి స్వాతంత్ర్యమే ముఖ్యమని ఉరితాడును ముద్దాడినా వీరుడు..భగత్ సింగ్

## సిపిఐ..రామకృష్ణ





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం నా ప్రాణం కన్నా మిన్న భారతదేశానికి స్వాతంత్రమే ముఖ్యమని భావించి ఉరితాడుని ముద్దాడిన భగత్ సింగ్117 జయంతి వేడుకల్లో పాల్గొన్న సీపీఐ రామకృష్ణ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..12 సంవత్సరాల వయసులోనే దేశ స్వతంత్ర కోసం ఆలోచించినటువంటి మహా నీయుడు బ్రిటిష్ వాళ్లను గడగడలాడించిన దీరుడు భారతదేశానికి స్వాతంత్రమే నా ధ్యేయమని. తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా బ్రిటిష్ పార్లమెంటుపై పొగ బాంబు విసిరిన గొప్ప స్వాతంత్ర ఉద్యమకారుడు బ్రిటిష్ జైల్లో. స్వాతంత్ర ఉద్యమకారులను అణచివేసే ధోరణిలో, తిండి లేకుండా నరకయాతన చూపిస్తున్న బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా.114 రోజులు జైల్లో ఉద్యమాన్ని నడిపి, జై ఖైదీలకు, న్యాయం చేసిన వీరుడు, గొప్ప వీరుని బాటలో యువత నడుచుకోవాలని ఎలాంటి చెడు అలవాట్లకు అట్రాక్టివ్ కాకుండా, భగత్ సింగ్ గారి ఆశయ సాధనలో యువత ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కే శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కే వెంకటస్వామి దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కే సుధాకర్, రామస్వామి, మండల అధ్యక్షులు జె శ్రీనివాస్, మండలం దళిత హక్కుల పోరాట సంఘం కార్యదర్శి ఎస్ కొండలయ్య, ఏఐఎస్ఎఫ్. మండల కార్యదర్శి అధ్యక్షులు టీ నితీష్, తేజ, ఇజ్జత్ నగర్ కార్యదర్శి ఎం వెంకటేష్, ఏం అశోక్, జై తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100 సిబ్బంది, ప్రజల పట్ల బాధ్యతగా మెలగాలి

## మెదక్ జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి





(మెదక్ జిల్లా) సెప్టెంబర్ 30 (తరణం బ్యూరో) మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా బ్లూ కోట్స్ మరియు పెట్రో కార్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా ఎస్.పి.శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. డయల్ 100 అనగానే మొదటగా పోలీస్ ఏ గుర్తుకొస్తారని డయల్ 100 ఎమర్జెన్సీ సర్వీసెస్ ద్వారా ప్రజలను రక్షించడంలో పోలీసుల ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం యొక్క సామర్థ్యానికి నిదర్శనం అని బ్లూ కోట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది 24 7 ప్రజలలో ప్రజలతో ఉంటారు కాబట్టి ఎక్కడ ఏమి జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించేలా ప్రజలతో సంబంధాలు పెంచుకోవాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. తద్వారా నేరాలను ముందే అంచనా వేసి నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, శాంతి భద్రతలకు సంబంధించిన ప్రతీ అంశాన్ని ముందుగానే అంచనా వేయగలగాలని సూచించారు. అలాగే డయల్ 100 కాల్ గాని ప్రజల వద్ద నుండి ఏదైనా అత్యవసర ఫోన్ కాల్ వచ్చినప్పుడు పోలీస్ పెట్రో కార్ డ్రైవర్లు అత్యవసర సమయంలో ప్రజలు వినియోగించే కాల్స్ పట్ల వేగవంతమైన స్పందన తప్పక ఇవ్వాలని తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరి సేవలు అందించాలని, డయల్ 100 సిబ్బంది, ప్రజల పట్ల బాధ్యతగా మెలగాలని, అత్యవసర సమయంలో అందుబాటులో ఉండి, వాహనాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.సిఐ శ్రీ. సందీప్ రెడ్డి ,డీసీఆర్బీ సిఐ శ్రీ. మధుసూదన్ గౌడ్ ఐటీ కోర్ టీం సిబ్బంది శ్రీ. అమర్ , బ్లూ కోట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది పాల్గొన్నారు.

# గూడూరులో జెండా వేడుకకు అంతా సిద్ధం

## -50కి పైగా ఆంజనేయస్వామి జెండాలు ఏర్పాటు

## -రూ లక్షల్లో ఖర్చు



నెల్లూరు సెప్టెంబర్ 30(తరణం బ్యూరో )భక్తులు అత్యంత విశ్వాసంతో జరుపుకునే పండుగ జెండా పండుగ..సమైక్యతకు చిహ్నంగా..భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా దసరా పండుగ జరుపుకోవడం ఆనవాయితీ..మైసూర్ తరువాత గూడూరు పట్టణంలో జెండా పండుగ అత్యంత వైభవంగా జరుగుతుంది..ఈ క్రమంలో భాగంగా బుధవారం రాత్రి గూడూరు పట్టణంలో జెండా పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు.మహాలయ అమావాస్య రానే వచ్చింది..గూడూరుకు దసరా శోభ సంతరించుకుంది...దసరా వేడుకలకు ముందు జెండా పండుగ గూడూరు పట్టణంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీ..ఈ క్రమంలో భాగంగా బుధవారం రాత్రి గూడూరు పట్టణంలో 70 వరకు ఆంజనేయ స్వామి జెండాలు ఊరేగనున్నాయి..పట్టణంలోని ప్రధాన వీధులు పోటాపోటీగా జెండా ఉత్సవం నిర్వహించడం జరుగుతోంది..జెండా పండుగ విశిష్టతను ఒకసారి మననం చేసుకుందాం...గూడూరు పట్టణం ఏర్పడిన తొలి రోజుల్లో వ్యాధులు ప్రబలడం,పశువులు చనిపోవడంతో ప్రజలు భీతిల్లిపోయారు..సకాలంలో వర్షాలు కూడా కురియక పంటలు పండేవి కాదు..ప్రజలు వ్యాధుల బారిన పడడంతో..ఆంజనేయ స్వామిని పూజిస్తే ఎలాంటి దోషాలు ఉండవని పెద్దలు భావించి...సుమారు 74 ఏళ్ళ కిందట బొడ్డుచౌక వద్ద శక్తిరాయి ఆంజనేయ స్వామి జెండాను ప్రతిష్ఠించినట్లు పెద్దలు చెబుతుంటారు..132 రూపాయలతో ప్రారంభమైన జెండా ఉత్సవం...నేడు 15 లక్షల రూపాయలకు దాటింది.1948 ప్రాంతంలో బొడ్డుచౌక,బజారువీధి ప్రాంతంలో మొదటిసారిగా ఆంజనేయ స్వామి జెండాను ఊరేగించారు.ఆరు గజాల తెల్లని గుడ్డపై సంజీవని పర్వతం తీసుకుని భూమిపై దిగుతున్న భంగిమలో ఆంజనేయ స్వామి చిత్రాన్ని బొగ్గుతో తీర్చిదిద్ది విజయదశమి ముందు వచ్చే అమావాస్య నాడు అసుర సంధ్య వేళ కాగడాల వెలుగుల్లో ఎనిమిది అడుగుల వెదురు కర్రకు జెండాను కట్టి తప్పెట్ల హోరు నడుమ గ్రామోత్సవం నిర్వహించి బొడ్డు చౌక వద్ద ప్రతిష్ఠించారు.అప్పటినుండి జెండా వేడుకలు ఆనావాయితీగా మారాయి.1969లో 132 రూపాయలతో తూర్పువీధిలో కర్రకు స్వామి వారి జెండాను కట్టి ఊరేగించి పండుగ నిర్వహించారు.అప్పటినుండి గూడూరు గ్రామం సుభిక్షంగా ఉండడంతో ప్రతి ఏడాది ఆంజనేయ స్వామి జెండా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా మారింది..కాల క్రమంలో ఈ జెండా పండుగను గొప్ప వేడుకగా నిర్వహిస్తున్నారు..ప్రధాన వీధుల్లో నిర్వాహకులు పోటాపోటీగా డబ్బు వెచ్చించి అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. ఒక్కో జెండాకు ఐదు లక్షల నుండి 20 లక్షల వరకు ఖర్చు పెడుతున్నారు.ఆయా ప్రాంతాల వారు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి విరాళాలు అందిస్తుండడంతో ఏ ఏటికాయేడు జెండా పండుగకు ప్రాధాన్యత సంతరించుకుంటోంది..ఈ జెండా పండుగలో సాంస్కృతిక కార్యక్రమాలు,మహిషాసుర మర్దిని,పార్వతీపరమేశ్వరుల వేషధారణలు,వివిధ దేవతామూర్తుల వేషధారణలతో పాటు డీ.జె,తెనాలి బ్యాండు,తీన్ మార్,కేరళ బ్యాండు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి..ఈ ఆంజనేయ స్వామి జెండా పండుగకు దూర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులు,బంధువులు కూడా గూడూరుకు చేరుకుంటారు..ఈ నేపద్యంలో భాగంగా బుధవారం రాత్రి గూడూరు పట్టణంలో జరిగే జెండా పండుగకు ఇప్పటికే నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు.ప్రధాన వీధులైన తూర్పువీధి,కరణాల వీధి,ఐసిఎస్ రోడ్డు,కుమ్మరి వీధి,కోనేటిమిట్ట,గమళ్ళపాళెం,హైస్కూల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో మిరుమిట్లు గొలిపే విధంగా విద్యుత్ దీపాలంకరణ చేశారు.ప్రధాన కూడళ్ళల్లో నిలువెత్తు దేవాతా మూర్తుల ప్రతిమలను సిద్ధం చేశారు.కళాకారులు ఆంజనేయుడి చిత్రాన్ని అందంగా తీర్చిదిద్దే పనిలో నిమగ్నమయ్యారు.ఈ ఉత్సవాలు చూసేందుకు వివిధ ప్రాంతాలనుండి ప్రజలు విరివిగా తరలివస్తారు..జెండా పండుగ నాడు స్వామి వారి చిత్రాన్ని ట్రాక్టర్ పై అలంకరించిన ఆర్చిలో ఉంచి ఊరేగిస్తారు.ఈ నేపద్యంలో జెండా పండుగ..పోలీసులకు ఒక సవాల్ గా మారుతుంది..ప్రతి వీధిలో ఏర్పాటు చేసే జెండా వద్దకు అధిక సంఖ్యలో ప్రజలు రానుండడంతో వివాదాలు జరగకుండా ఉండేలా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తారు.

# క్షతగాత్రున్ని ఆదుకొని మానవత్వం చాటుకున్నఖానాపూర్ ఎమ్మెల్యే. బొజ్జు పటేల్



ఖానాపూర్ సెప్టెంబర్ 30(తరణం బ్యూరో ) ఉట్నూర్ మండలంలోని ఆందోలి గ్రామ సమీపంలో ఓ యువకుడు బైక్ మీద నుండి ప్రమాదవశాత్తు కిందపడి గాయలతో కొట్టుమిట్టాడుతున్న ఈ క్రమంలో ఉట్నూరు నుండి ఇంద్రవెల్లికి వెళ్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దృశ్యాన్ని గమనించి మార్గమధ్యంలో క్షతగాత్రుడిని చూసి వాహనాన్ని నిలిపివేశారు. వెంటనే అంబులెన్స్ లో ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సరైన సమయంలో చికిత్సకు అందించి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడి మానవత్వం చాటుకున్నారు.

# గూడూరులో ఆంజనేయ స్వామి జండా ఉత్సవం ప్రశాంతంగా జరగాలి

### డి.ఎస్.పి వివి రమణ



నెల్లూరు సెప్టెంబర్ 30(తరణం బ్యూరో )గూడూరు పట్టణంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించే జెండా పండుగను ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని డీఎస్పీ వివి రమణ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం రోజునే గాంధీ జయంతి కావడంతో ఆరోజు ఎక్కడ మద్యం ఉండకూడదని అన్నారు. ఎవరైనా మద్యం సేవించి వివాదాలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జండా ఉత్సవంలో డీజే ఏర్పాటు చేస్తే ఇబ్బందులు ఉంటాయని ఓ మహిళ తమకు ఫిర్యాదు చేసిందని, గుండె జబ్బులు ఎక్కువగా ఉన్నవారు ఉండడంతో డీజే లేకుండా చూడాలని కోరినట్లు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో భాగంగానే జెండా ఉత్సవం రోజున డీజే లేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు పరిసర ప్రాంతాల నుండి ఆంజనేయస్వామి జెండా ఉత్సవానికి వచ్చేవారు సాయంత్రం 7 గంటల లోపు వస్తే.. వారికి పార్కింగ్ ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని, ఆ విధంగా రావాలని డి.ఎస్.పి రమణకుమార్ వివరించారు.ఈ కార్యక్రమం లో ఒకటో పట్టణ సిఐ శేఖర్ బాబు, రెండో పట్టణ సీఐ శ్రీనివాసులు రావు,ఎస్ ఐ గోపాల్,తిరుపాల్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స

### - కడప నగర వైద్యులతో సమావేశం





స్థానిక ఐఎంఏ హాలు నందు నిరంతర వైద్య విద్యలో భాగంగా, ప్రముఖ ఆర్థో , కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సి విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో రోబోటిక్ కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స విధానం గురించి వివరించడానికి కడప నగరానికి చెందిన ప్రముఖ వైద్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో వైద్యరంగంలో అత్యాధునిక పద్ధతులు అందుబాటులోకి వస్తున్నాయని, మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా మన కడప నగరంలో నేడు సుశిక్షితులైన వైద్యులు అత్యాధునికమైన వైద్య విధానాలను అమలు చేస్తున్నారని అన్నారు.విద్యాసాగర్ హాస్పిటల్ నందు కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలలో అత్యాధునికమైన రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స విధానాన్ని మొదటిసారిగా కడపకు తీసుకువచ్చిన అనతి కాలంలోనే 300కు పైగా సర్జరీలను విజయవంతం చేయడం జరిగిందని, ఈ విధానంలో 100% కచ్చితత్వంతో నిర్దిష్టమైన పరిమాణాలతో, కోణాలతో ఖచ్చితమైన అమెరికను కలిగి సాధారణ మోకాళ్ళకు దీటుగా త్వరితగతిన నడవగలగడం ప్రత్యేకతలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్య రెడ్డి, డాక్టర్ బాల్రెడ్డి, డాక్టర్ పల్లా భాస్కర్, డాక్టర్ నాగేంద్రప్రసాద్, డాక్టర్ జయ సోమేశ్వర్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళీ మాధవ్ తదితర వైద్యులు పాల్గొన్నారు.

# చెత్త కేంద్రాలకు వైకాపా రంగులు మాత్రమే వేసింది

### పునః ప్రారంభమైన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం

### గూడూరు అధికార ప్రతినిధి యల్లసిరి నాగార్జున



నెల్లూరు సెప్టెంబర్ 30(తరణం బ్యూరో )చిట్టమూరు మండలం పరిధిలోని ఈశ్వరవాక గ్రామంలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు సూచనలు మేరకు గ్రామంలోని గ్రామ పంచాయతీ నాయకులు కస్తూరయ్య,జనార్ధన్ రెడ్డి సలహామేరకు గ్రామ సచివాలయం సిబ్బంది నేతృత్వంలో స్వచ్ఛ భారత్ షెడ్లను పూజా కార్యక్రమాలతో మళ్ళీ పునః ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి ఎల్లసిరి నాగార్జున మాట్లాడుతూ.. గత ఐదేళ్ల క్రితం తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో నిర్మించిన చెత్త సేకరణ షెడ్లను గత ప్రభుత్వం ఎటువంటి అవసరాలకు ఉపయోగించకుండా నిరూపయోగంగా ఉంచడంతో,అధికారంలోకి వచ్చిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను ఏర్పాటుచేసి గ్రామంలో ఉన్న ప్రజలు వ్యర్థమైన చెత్తను వర్మీ కంపోస్ట్ ఎరువులుగా ఉపయోగించి చెత్త సేకరణతో సంపద సృష్టించి నిర్వహించి మన వ్యవసాయనికి ఎరువులు తయారు చేసి,వాన పాముల పెంపకాలను ద్వారా కూడా చెత్త వలన మనం ఏయే ఉపయోగాలు పొందవచ్చునో తెలియజేసేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టి మళ్ళీ చెత్త సేకరణ కోసం స్వచ్ఛ భారత్ షెడ్లను పునః ప్రారంభించడం సంతోషంగా ఉంది.వైకాప చెత్త నుండి సంపద తయారు చేయకుండా కేంద్రాలకు రంగుల వేసి ఆదాయనికి గండి కొట్టి,ప్రజా ధనాన్ని వృధా చేశారు.చెత్త నుండి సంపద సృష్టించి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి వినియోగపడుతుందని ఆశయంతో ప్రభుత్వం చెత్త సంపద కేంద్రాల నిర్వహణ చేస్తుందని నాగార్జున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,యువ నాయకులు యర్రాబత్తిన చంద్ర శేఖర్,గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలను సందర్శించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్ 30 తరణం విలేఖరి ముందు నడిచేవాడు నాయకుడు కాదు వెనుక నుంచి నడిపించే వాడే నిజమైన నాయకుడు అని నిరాడంబరుడు, సత్యశీలి,మంచికి మారుపేరు మరియు ధర్మవరం ఎమ్మెల్యే,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య, విద్యాశాఖ మంత్రి అయిన సత్య కుమార్ యాదవ్ నేడు బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలను సందర్శించడం జరిగింది. మంత్రి చేతులమీదుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బీరం విద్యాసంస్థల అధినేత అయిన బీరం సుబ్బారెడ్డి ని ఘనంగా పూలమాలలు,శాలవులతో సత్కరించడం జరిగింది.మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీరం సుబ్బారెడ్డి బిజెపి ఉపాధ్యక్షులుగా నియమతులైన ఇంత తక్కువ కాలంలోనే 3600 మందిని భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా చేర్చడం అనేది హర్షించదగిన విషయం అన్నారు.కేవలం సిద్ధాంతాన్ని నమ్మడంతోనే బిజెపి తనను ఈ స్థాయికి ఎదిగేలా చేసిందన్నారు. జీవితంలో పార్టీలో నిబద్ధతతో పనిచేసేవారు ఎప్పుడు ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు. అధిష్టానం అప్పగించిన పనిని చిత్తశుద్ధితో, నిబద్ధతతో చేసేవారికి ఎల్లప్పుడూ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు.కార్యక్రమంలో బీరం



విద్యాసంస్థల సరస్వతమ్మ , డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ , పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపాల్ చందర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కె.తిమ్మాపురం గ్రామంలో రైతులకు ఉచితంగా ప్రొద్దుతిరుగుడు విత్తనాల ప్యాకెట్లు పంపిణీ.

### యన్.డి.ఏ కూటమి నాయకుల చేతుల మీదుగా ప్రొద్దుతిరుగుడు విత్తనాల ప్యాకెట్లను రైతులకు అందించిన మండల వ్యవసాయ అధికారి.

ముద్దనూరు సెప్టెంబర్ 30( తరణం విలేఖరి )ముద్దనూరు మండలం లోని కె.తిమ్మాపురం రైతు సేవా కేంద్రంలో ప్రొద్దుతిరుగుడు(చిరు సంచులు)పథకం, మినికిట్స్ యన్.డి. యస్. హెచ్.1012 రకం విత్తనాలను గ్రామ నాయకులు చింతా. శివరామిరెడ్డి ,రాజుల.శివ శంకర్ రెడ్డి తిమ్మాపురం గ్రామ నాయకుడు భీమ్ చర్ల ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఉచితంగా రైతులకు అందించి నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి. వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 67 మంది రైతులకు మినికిట్స్ కు సంబంధించి 2 కిలోల ప్యాకెట్లను ఉచితంగా,పంపిణీ చేసినట్లు తెలిపారు.విత్తనాలు తీసుకున్న రైతులు రబీలో పంట సాగు చేసి పంట దిగుబడులను అంచనా వేయాలని రైతులకు సూచించారు.ఈ రకం మన ప్రాంతానికి అనువైనాదా?కాదా?దిగుబడులు ఆశాజనకంగా వస్తాయా?లేదా?చీడ పీడలను తట్టుకుంటాయా? లేదా?అనే విషయాలను రైతు లు సాగు చేసి ప్రత్యక్షంగా తెలుసుకోవడం కొరకు ఈ రకం



విత్తనాలను ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.యస్.కె.సిబ్బంది యమ్.జ్యోతి, గ్రామ రైతులు,బి.రామ గోపాల్ రెడ్డి, సి.కృష్ణకుమార్ రెడ్డి. ఆర్.శివ రామి రెడ్డి,బి.సాంబ శివా రెడ్డి,సుబ్బారెడ్డి లు ఆర్.సాయి నాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# అనకాపల్లి కలెక్టర్ తో జడ్పీ ఛైర్ పర్సన్,జడ్పీటీసీలు భేటీ

అనకాపల్లి.సెప్టెంబర్30,తరణం ప్రతినిధికలెక్టర్ విజయ కృష్ణన్ని ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీటీసీల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది.సోమవారం అనకాపల్లి కలెక్టరేట్లో జడ్పీ ఛైర్ పర్సన్ జే.సుబద్ర,జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు దొండా రాంబాబు,పలువురు జడ్పీటీసీలు కలిశారు.కలెక్టర్ని సాలువతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు,ప్రోటోకాల్ అంశాలపై కలెక్టర్తో చర్చించినట్లు రాంబాబు తెలిపారు.



# మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

### లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి. సెప్టెంబర్ 30 తరణం విలేఖరి లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని విధాలుగా మంత్రి సహకారంతో అభివృద్ధి చేసి ఎటువంటి సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తామని మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలంలో త్రాగునీరు, కరెంటు, ఉచిత వైద్యం, రవాణా, డ్రైనేజీ సమస్యలు లేకుండా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్య కొరకు బోర్లు వేసి త్రాగునీరు సరపరా చేయడం జరజరుగుతుంది . అసంపూర్తిగా ఉన్న రాయచోటి చాగలమర్రి హైవే ను మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని దానిపై మంత్రి సానుకూలంగా స్పందించి కాంట్రాక్టర్లతో మాట్లాడి ఇప్పటికే పనులు ప్రారంభించారని వీలైనంత తొందరగా హైవే పనులు మంత్రిగారు సహకారంతో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల నాయకుడు యనమల మదనమోహన్, సేఫినాయక్ ,శశినాయక్, నసిరుద్దీన్, మక్బూద్, కావలి ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి ఎనమల విశ్వనాథ్,నజీర్, తెలుగుదేశం పార్టీకార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# నగర పంచాయతీ అత్యవసర సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు గైరాజరు.

కమలాపురం, సెప్టెంబర్ 30(తరణం విలేకరి)నగర పంచాయతీ కార్యాలయంలో ఈరోజు ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశానికి తమ పార్టీ కి చెందిన కౌన్సిలర్లు హాజరు కావడం లేదని చైర్మన్ మార్పురి మేరి, వైస్ చైర్మన్ మారు జోల్ల శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ సాదిక్, పట్టణ వైసిపి అధ్యక్షులు చవ్వా రెడ్డి గంగాధర్ రెడ్డి, ఆ పార్టీ కౌన్సిలర్లు లు అన్నారు ఈరోజు స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత సమావేశాల్లో మైంటెన్స్ కు సంబంధించిన పనులను ఆమోదించిన బిల్లులు ఇంతవరకు మంజూరు కాలేదన్నారు. అత్యవసర సమావేశం అంటూ నోటీసులు ఇచ్చారు. ఇటీవల జరిగిన పనులకు సంబంధించిన బిల్లును మంజూరు చేయించుకొనుటకై ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారన్నారు. కావున ఈ అత్యవసర సమావేశాన్ని హాజరు అవడం లేదని తెలిపారు. మీడియా సమావేశంలో వైసిపి నాయకులు మస్తాన్ , ఖాజా హుస్సేన్ ఆ పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు

01.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 9/30/2024 6:51 PM Page 8



# జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించండి




కడప, సెప్టెంబర్ 30 (తరణం బ్యూరో) : ఇష్టంతో విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని జేసి అదితి సింగ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారి కార్యాలయంలో అమలు అవుతున్న పథకాలలో భాగంగా.. జిల్లాలోని వివిధ ప్రాంతాలలో విద్యను అభ్యసిస్తున్న విభిన్న ప్రతిభా వంతులైన అంధులు, బదిరులు వారి విద్యని కొనసాగించడానికి వీలుగా ల్యాప్ టాప్ లు, టచ్ ఫోన్ లను జేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జేసి అదితి సింగ్ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నతస్థానాలకు ఎదగాలంటే ..ప్రతి ఒక్కరు చక్కని ప్రణాళిక రూపొందించుకుని, కష్ట పడి కాకుండా ఇష్టంతో చదువుకోవాలి అన్నారు. అప్పుడే మన కష్టానికి తగ్గ ఫలితం అందుతుందన్నారు. మిగిలిన వారి కంటే విభిన్న ప్రతిభావంతులు ఎందులోనూ తీసిపోరని అన్నారు. అనంతరం 4 ల్యాప్ టాప్ లు, 10 డైసీ ప్లేయర్ ,12 టచ్ ఫోన్ లను జేసి లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమమంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సహాయ సందాలకులు ఆర్. వి. కృష్ణ కిశోర్, సమాచార శాఖ సహాయ సందాలకులు వేణుగోపాల్ రెడ్డి, విభిన్న ప్రతిభావంతుల పర్యవేక్షకులు అనిల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

## -జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప, సెప్టెంబర్,30 (తరణం బ్యూరో) : జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో పాటు డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, ..లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్నిఎర్రగుంట్ల మండలం, కలమల కాలనీకి చెందిన తప్పేట ప్రసాద్ తన ఆధీనంలో ఉన్న భూమి సమస్య పరిష్కారం కోసం విన్నవించారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం కృష్ణం శెట్టి పల్లికి చెందిన కె. వెంకట స్వాతి కవిత తన భర్త చనిపోయారని భర్త ఉద్యోగం తనకు కారుణ్య నియామకం ద్వారా ఇప్పించాలని విన్నవించారు.కడప నగరంపై చెందిన టి. శేఖర్ తాను 13-3-2024న ఎన్నికల డ్యూటీని జమ్మలమడుగు లో వేశారని ఆరోగ్యం సరిగా లేక సంతకం చేయలేదని, తన ఇంక్రిమెంట్ నిలుపరాదని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# వైద్య ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తున్నాం

## -వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్
## -ప్రభుత్వ దంత వైద్య కళాశాల, జిజిహెచ్ సూపర్ స్పెషాలిటీ బ్లాకులో పలు ప్రారంభోత్సవాలు



కడప, సెప్టెంబర్ 30( తరణం బ్యూరో) : వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్టం చేసేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని.. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.సోమవారం వైఎస్ఆర్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ జిజిహెచ్ ప్రాంగణంలోని ప్రభుత్వ దంత వైద్యకళాశాలలో రూ.14 లక్షలతో అభివృద్ధి చేసిన మినీ ఆడిటోరియం, ఎమర్జెన్సీ డెంటల్ క్లినిక్, సెంట్రల్ ల్యాబ్ లో రూ. 2.లక్షలతో ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలను అలాగే.. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ బ్లాకులో రూ.6 కోట్లకు పైగా వెచ్చించి నూతనంగా ఏర్పాటు చేసిన క్యాథ్ లాబ్ సెంటర్ ను... ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవీ రెడ్డి, జేసీ అదితి సింగ్ లతో కలిసి.. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం దంత వైద్యకళాశాల మినీ ఆడిటోరియంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఏ ఒక్క నిరుపేద ప్రాణానికి... వైద్యం కొరత రాకూడదన్న సహృద్భావంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..పవైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే డా. ఎన్టిఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా.. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం పూర్తి ఉచితంగా అందిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్టం చేస్తున్నాయన్నారు. గ్రామస్థాయిలో కుడా నాణ్యమైన ప్రభుత్వ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా స్థాయి ఆసుపత్రులకు అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. దశల వారీగా రాష్ట్రంలో ఇప్పటికే మంజూరైన వైద్యకళాశాల లను పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జిల్లా స్థాయి ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకుని.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి కోరారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా.. అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసేలా మార్పును తీసుకురావాలని అన్ని విభాగాల వైద్యాధికారులకు మంత్రి సూచించారు కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ, వైద్యసేవలను సక్రమంగా అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం, జిల్ ప్రజా ప్రతినిధుల సహకారం సత్ఫలితాలను అందిస్తోందనిస్తోందన్నారు. గతం కంటే ప్రస్తుతం.. ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సదుపాయాలు, వైద్యసేవలు మెరుగ్గా అందుతున్నాయని.. గ్రామీణ వైద్యశాలల రూపురేఖలు మారిపోతున్నాయని.. వైద్య రంగం పటిష్ఠతకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్సీ), 104 అంబులెన్స్ ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు విస్తృతంగా, సంతృప్త స్థాయిలో అందుతున్నాయన్నారు. అన్ని ప్రాంతాల్లో అందరి ఆరోగ్య సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖను మరింత పటిష్టం చేయడం జరుగుతోందన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా.. ముఖ్యమంత్రి అక్కడి వైద్యశాలల్లో వైద్య సదుపాయాలను సమకూర్చడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో.. ప్రాంతీయ వైద్య సంచాలకులు డా. శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, సూపర్ స్పెషాలిటీ సూపరింటెండెంట్ డా. సురేశ్వర్ రెడ్డి, రిమ్స్ ప్రిన్సిపల్ డా. సురేఖ, డిసిహెచ్ఎస్ డా.హిమదేవి, సూపర్ స్పెషాలిటీ బ్లాక్ సూపరింటెండెంట్ డా. సురేశ్వర్ రెడ్డి, కార్డియాలజీ విభాగాదిపతి డా.రాజశేఖర్, వైద్యులు, మెడికల్ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు

# రాజకీయాలకు అతీతంగా రాయచోటి పట్టణ అభివృద్ధికి కలిసి పని చేద్దాం

## -పట్టణంలో సమస్యల పరిష్కారానికి సహకారాలు అందిస్తాం
## -అర్హులైన అందరికీ పింఛన్లు, ఇండ్లు మంజూరుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
## -ఆదాయం పెంచడానికి మున్సిపల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు
## -రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి



అన్నమయ్య సెప్టెంబర్ 30( తరణం బ్యూరో) రాజకీయాలకతీతంగా రాయచోటి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి అన్నారు.సోమవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఫయాజ్ భాషా అధ్యక్షతన జరిగిన రాయచోటి పురపాలక కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో మంత్రివర్యులు మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఏర్పడి 110 రోజులు అయింది. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం డీఎస్సీ తో పాటు ఇతర స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని.. దసరా నుంచి రాష్ట్రంలో పేదలకు మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వబోతున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఉచిత బస్సు సౌకర్యం కూడా మహిళలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వాలు, నాయకులు మారినా ప్రజలకు మంచి చేసే విధంగానే ఉండాలని అదే తమ నినాదం అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాయచోటి పురపాలకలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఇందుకు పురపాలక పాలకపక్షం సహకరించి ముందుకు వెళ్లాలన్నారు. అర్హులైన వృద్ధులకు పెన్షన్లు, పేదలకు ఇల్లు మంజూరు చేస్తామని పురపాలకలో గత పాలనలో వచ్చిన నిధులు ఎక్కడ వెచ్చించారో కూడా తెలియని పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు. వెలుగల్లి నీటి పథకం ద్వారా పట్టణానికి తాగునీరు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలను గుర్తించి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. పట్టణంలో రెవెన్యూ స్థలాలను గుర్తించి కాంప్లెక్స్ ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాయచోటి మార్కెట్ యార్డును పునరుద్ధరించడం, అన్ని వర్గాలకు సంబంధించి స్మశాన వాటికల ఏర్పాటు కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే పట్టణంలో కుక్కల సమస్య ఉన్నట్లు దృష్టికి వచ్చిందని దాని పరిష్కారానికి కూడా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాయచోటి పాత టౌను మరియు మిగిలిన చోట్ల పాత విద్యుత్తు ఉన్నాయని వాటిని తొలగించి కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రానున్న ఐదు సంవత్సరాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని, అందరి సహకారంతో రాయచోటి నియోజకవర్గాన్ని రానున్న ఐదేళ్లలో అభివృద్ధి చేసి తీరుతానని ఆయన పేర్కొన్నారు. అంతకుముందుగా కౌన్సిల్ సమావేశంలో సభ్యులు వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నిటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు మంత్రి సూచించారు. అనంతరం మొదటిసారిగా మంత్రి హోదాలో కౌన్సిల్ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని రాయచోటి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులందరూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి పల్లెకు వైద్యశాల మంజూరు చేయాలని మంత్రికి వినతి

## సర్పంచ్ జంబు సూర్యనారాయణ



రాజంపేట/ నందలూరు. సెప్టెంబర్.30 (తరణం ప్రతినిధి)నందలూరు మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలో ప్రభుత్వ వైద్యశాల మంజూరు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సోమవారం కడపకు వచ్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసి నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలో నాగిరెడ్డిపల్లి, కుమ్మ రపల్లి, ఇసుకపల్లి, ఇసుకపల్లి హరిజనవాడ, నారాయణరాజుపేట, అరవపల్లి గాంధీనగర్, తోట పాలెం, బస్టాండ్ లతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో దాదాపు 20 వేల మంది జనాభా ఉన్నారని ఈ ప్రాంతంలో వైద్యశాల లేకపోవడంతో ప్రజలు ఇబ్బందుల కు గురవుతున్నారని ప్రజల ఆకాంక్ష మేరకు నూతన మినీ వైద్యశాలను మంజూరు చేయడం ద్వారా నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలతో పాటూరు తొగురుపేట గ్రామస్తులు కూడా ఎంతో అనువుగా ఉంటుందని ఈ విషయాన్ని తమరు దృష్టిలో పెట్టుకొని వైద్యశాల మంజూరు చేయాలని మంత్రి కి అందజేసిన వినతిపత్రంలో పేర్కొనడం జరిగిందని సర్పంచి జంబు సూర్య నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతురాజు మస్తానయ్య. జిల్లా మాజీ వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి సయ్యద్ అమీర్ భాజపా యువ నాయకులు గోపినేని హిమ గినాథ్ యాదవ్ ప్రసాద్ మళ్లీ తదితరులు పాల్గొన్నారు.

# యల్లమ్మ ఆలయంలో జనసేన ప్రాయశ్చిత్త దీక్ష



రాజంపేట. సెప్టెంబర్.30 (తరణం ప్రతినిధి)జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయ కర్త యల్లటూరు శ్రీనివాసరాజు సోదరుడు శివరామరాజు ఆధ్వర్యంలో తిరుమల లడ్డూ అపచారంపై సోమవారం పట్టణ శివారులోని యల్లమ్మ ఆలయంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు దీపారాధన కార్యక్రమంలో భాగంగా మొదట ప్రత్యేక పూజలు నిర్వహించి దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు కాకర్ల రాముడు, శ్రీనివాసులు నాయుడు, సుధాకర్ బాబు, నారాదాసు రామచంద్ర, మౌల, మల్లి, నాగరాజ, మణి, నారాయణ, హరి, సురేష్, చింతల శివ, అనిత, సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.